చదివండి!
ఆంధ్ర సచిత్ర వారపత్రిక
కుటుంబంలో ప్రతి ఒక్కరు
చదువదగిన కథలు,
విశేషాలు ఎన్నో ఉన్నాయి!!
విడువకుండా ప్రతివారము చదవండి

Regd No M 1118

సంపుటం 45 సంచిక 108

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

మంగళవారం 18-7-1961 ★ THE ANDHRA PATRIKA - MADRAS 8 పుటలు 7 నయాపైసలు

ఉత్తమ రకపు
పెంటిజ్ మాల్
(తెలుగు లేకుండా)
1 తీవ్రతను త్వరగా తగ్గించును
2 వాడినతర్వాత గుండెలో మంట, పోటు వుండదు
3 క్రమంగా వాడినచో జబ్బు తిరిగిరాదు
ఆంధ్ర డిస్ట్రిబ్యూటర్లు
దాదా & కంపెనీ (ఆంధ్ర)
పోస్టు బాక్సు నెం 181
విజయవాడ - 1

పంచాయతీరాజ్యంఫలితాలనేభారతంలోప్రజాస్వామ్యానికిమనుగడ

అధికార్ల అనవసర జోక్యంలేకుండా ఆ సంస్థలు సక్రమంగా పనిచేసేట్లు చూడాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి

హైదరాబాదులో సమాజవికాసశాఖమంత్రుల సమావేశానికి శ్రీ సంజీవయ్య ప్రారంభోత్సవం

స్థానికసంస్థలవలె ఖచ్చితమైనహోదా ఇవ్వడానికి అవసరమైతే రాజ్యాంగాన్ని కూడా సవరించతగునని సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జూలై 17

"పంచాయతీరాజ్యం జయ పదమైతేనే, ఈ దేశంలో ప్రజాస్వామ్యం వేరుపోనుకుని నిలబడగలుగుతుంది పంచాయతీరాజ్యం జయప్రదమవాలంటే, గ్రామీణ ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి అయ్యేందుకు జరిగే కృషిపై ఆధారపడిఉంటుంది కనుక పంచాయతీ సంస్థల స్వపరిపాలనాధికార ప్రతిపత్తిలో ఆట్టే జోక్యం కల్గించుకోకుండా, వాటిద్వారా అభివృద్ధికార్యక్రమాలు సక్రమంగా అమలు జరిగేట్లు చూడాలి" అని ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నేడిక్కడ వివిధ రాష్ట్రాల సమాజవికాసశాఖామంత్రుల సమావేశం ప్రారంభిస్తూ చెప్పారు

ఈ సమావేశం ఈ ఉదయం 10 గంటలకు జూబిలీహాలులో జరిగింది పంచాయతీసంస్థలకు సంబంధించిన వివిధ సమస్యలను ముఖ్యమంత్రి ప్రస్తావించి, వివిధరాష్ట్రాలలో ఇవి వేరువేరుతీరులలో ఉన్నా, అన్నింటికీ ఉమ్మడిగావుండే సమస్యలేవో తేల్చి పరిష్కరించ ప్రయత్నించాలన్నారు పంచాయతీసంస్థల హోదా ఎలాంటిదో, అవి స్థానికసంస్థలవునో కాదో నిశ్చయంగా తేల్చాలని, వాటి ప్రతిపత్తిని ఇదమిత్థంగా నిర్ణయించడానికి అవసరమైతే రాజ్యాంగాన్ని కూడా సవరించాలని ఆయనఅన్నారు

తమ ప్రసంగంలో ముఖ్యమంత్రి యింకా యీ విధంగా తెలిపారు జిల్లాకు ఎనిమిది పంచవర్షప్రణాళికలు సమాజ అభివృద్ధి కార్యక్రమము అనేక మార్పులకు లోనైంది అట్లా వచ్చిన ప్రతి మార్పూ గూడా యీ కార్యక్రమం యొక్క ఉద్దేశ్యాన్నే మార్చివేసేటట్లు కనిపించింది ఐతే యింతవరకు వచ్చిన యీ మార్పులు అన్నిటిలోను అత్యంత ప్రధానమైన పరిణామం పంచాయతీ రాజ్యమనటంలో సందేహమే లేదు జాతీయ విధానాన్ని అనుసరించటానికి ఉంటుంది అని తెప్పనిసరి. అయితే యీ పద్ధతులో లేడాఉన్నప్పటికీ పంచాయతీ రాజ్యంలో ఉత్పన్నమైన కొన్ని సమస్యలు సర్వసాధారణమైనవిగా ఉంటాయి ఒక సమస్యను పునంగా నిర్వచించటమే ఆసమస్యలో మిక్కిలి జటిలమైన పని కాబట్టి, అలాంటి సమస్యలను వివరంగా పేర్కొని చర్చిస్తే, ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది ఈ చర్చలో వ్యక్తీకరింపబడే రకరకాల భావాలు అనుభవాల ద్వారా ఏవో కొన్ని పరిష్కార మార్గాలు బయలుదేరవచ్చు

ఈ సంస్థల స్వభావం వివిధంగా ఉండాలని మనము ఖచ్చితంగా భావించాలి అనేది మొదటిముఖ్యమైన ప్రశ్న ఇవి వెనుకటి స్థానిక సంస్థల మాదిరి స్థానిక సంస్థలు కావని తరచుగా చాలామంచిది చెపుతున్నారు గురి యివి అలాంటిస్థానిక సంస్థలు కాకపోతేవాటిని ఏమని మనము నిర్వచించాలి? వాటికి యిప్పుడు యింకా ఎక్కువ కార్యకలాపాలు, డబ్బు సమకూరుతున్నప్పటికి వాటిని విధిగా స్థానిక సంస్థలుగానే వ్యవహరించటం జరుగుతున్నది శ్రీ జే స్వయంగా పేర్కొన్నట్లు యీ సమస్యకు ఒక్కటే పరిష్కారమార్గం గోచరిస్తున్నది ఈ సంస్థలను తమ తమ స్థాయిలలో ప్రభుత్వ వ్యవస్థలుగా ఒక నిర్దిష్టమైన హోదా కన్పిస్తూ రాజ్యాంగానికి ఒక సవరణ ప్రతిపాదించటం కంటె గత్యంతరంలేదు దీనిని తీవ్రంగా ఎంత త్వరగా పరిశీలిస్తే అంతమంచిది.

"ఈనాడు పంచాయతీ సమితులు, జిల్లాపరిషత్తులు రెండు వేగవేగు కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి అవి మిత్తిగా సమాజ అభివృద్ధి కార్యక్రమమూ బ్లాక్ స్థాయిలో ప్రైమరీ విద్య, జిల్లా స్థాయిలో సెకండరీ విద్య లాంటి బదలాయించబడిన పనులు,

(5వ పేజీ చూడుడు)

టికి పంచాయతీ రాజ్యంలో ఉత్పన్నమైన కొన్ని సమస్యలు సర్వసాధారణమైనవిగా ఉంటాయి ఒక సమస్యను పునంగా నిర్వచించటమే ఆసమస్యలో మిక్కిలి జటిలమైన పని కాబట్టి, అలాంటి సమస్యలను వివరంగా పేర్కొని చర్చిస్తే, ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది ఈ చర్చలో వ్యక్తీకరింపబడే రకరకాల భావాలు అనుభవాల ద్వారా ఏవో కొన్ని పరిష్కార

శ్రీ కామరాజనాడార్ జన్మదినోత్సవ సభలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చవాన్ మాట్లాడారు

సమాజవికాస కృషికి సరైన గ్రామనాయకత్వం ముఖ్యం

పంచాయతీరాజ్యంద్వారా అది లభించగలదని మంత్రి శ్రీ రంగారెడ్డి ఆశాభావం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద, జూలై 17:

"ఏ ప్రజాసంస్థ విజయమైనా నాయకత్వముమీద ఆధారపడివుంటుంది గ్రామాల్లో నాయకత్వముదే పెద్ద సమస్యగా వున్నది పంచాయతీ రాజ్యస్థాపన, విద్య శిక్షణసౌకర్యాల ఫలితముగా గ్రామాలనుండి మంచి నాయకత్వము ఏర్పడి సమాజాభివృద్ధి కార్యక్రమం విజయవంతంకాగలదని ఆశిస్తున్నాము" అని ఎణాశాకలమంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి నేడు జూబిలీహాల్లో పంచాయతీపరిపాలన, సమాజాభివృద్ధాశాఖల మంత్రులకు స్వాగతంచెపుతూ అన్నారు

పంచాయతీ రాజ్యస్థాపనలవల్ల ప్రజలకు ప్రధానమైన వ్యవస్థను అందుబాటులో వుంచగలిగామని అంటూ శ్రీ రంగారెడ్డి ఇలాచెప్పారు "ఇక సంస్థలు ప్రజలకోరికలకు, యోగక్షేమాలకు భిన్నముగా వ్యవహరించటానికి వీలులేదు ఈ సంబంధములో ఇతరరాష్ట్రాల వారి అనుభవమును గమనించి పూర్తిగా ప్రయోజనము పొందుటకు కృషిచేశాం కనీసము స్థానికసంస్థల నిర్వహణ విఫలమవుటకుగల కారణములు కొన్నింటినితొలగించగలిగాం పంచాయతీ రాజ్యమువలన కలిగిన ఎక్కువ అయ్యాయనే విమర్శ ఒకటివుంది అయినదానికి కొనదానికి విమర్శించటంకన్న జరుగుతున్న పని పరిణామ పంథాలో జరుగుతున్నదీ లేనిదీ గమనించటం అవసరం ఇంతస్వల్పకాలంలో ఎంతదూరం వెళ్లామని గాక నడుస్తున్న మార్గము సరియైనదేనా చూడాలి

సమాజవికాస కార్యక్రమాన్ని పురస్కరించుకొని పంచాయతీ రాజ్యవ్యవస్థ ఏర్పడింది పంచాయతీ సమితికి 'బ్లాక్' యూనిట్‌గా వుండటమే ఇంగుకు నిదర్శనము పంచాయతీరాజ్య ప్రభావము సమాజవికాస కార్యక్రమము పైనకూడా వుంటుంది కనుక ఈ సమావేశ చర్చలలో పంచాయతీ రాజ్యమునకు ప్రముఖస్థానము వుండటంతో అపందర్భము ఏమీలేదు

పంచాయతీ రాజ్యమునకు సంబంధించి అనేక సమస్యలు వున్నాయి అవన్నీ ఈ రెండురోజులలో చర్చపరాగలవని ఆశిస్తున్నాను ఉదాహరణకు పంచాయతీ రాజ్యములో కలెక్టరు స్థానము, పంచాయితీలలో పార్లమెంటు శాసనసభ్యుల స్థానము, జిల్లా పరిషత్ పంచాయతీ సమితుల కార్యనిర్వాహణ ఉద్యోగుల విధులు, అధ్యక్షుల అధికారాలు, విధులలాంటివి అనేక సమస్యలు వున్నాయి

18 నెలల అనుభవంలో అదృష్టవశాత్ మా అనుమానాలు నిరాధారములని తేలినాయి సమితులు, జిల్లాపరిషత్‌లలో నిబ్బంది, ఎన్నిక ద్వారా వచ్చిన

(5వ పేజీ చూడుడు)

కట్నంకోసం హత్య

రాకాడిపాపా, ఇఖలీ జూలై 16 రోమ్ ఎమీలోని కొండ నగరంలో నిన్నరాత్రి 20 ఏళ్ల కుడ్య చిత్రలేఖకుడు, శ్రీ మావ్‌రో సెపాఫిని తానుడ పెళ్ళాడలవిన యువతిని, ఆమె పెంపుడుతల్లిని హత్యచేశాడు అతడు మరతుపాకి, చేతిబాంబులు మొదలైన ఆయుధాలతో ఆమె ఇంట్లోకి చొరబడ్డాడు కట్నం గురించి వచ్చిన తగాదామూలంగా ఆతనీ చర్యకు పూనుకున్నట్టు తెలుస్తున్నది నేడు అతడు స్వయంగా పోలీసులకు స్వాధీనం అయ్యాడు

చైనాప్రధాని చౌఎన్‌లైతో శ్రీఆర్. కె. నెహ్రూసమాలోచన

హాంకాంగ్, జూలై 16

భారత విదేశాంగశాఖ ప్రధానకార్యదర్శి శ్రీ ఆర్. కె నెహ్రూ ఇవాళ మధ్యాహ్నం పెకింగ్‌లో చైనాప్రధానినీ, విదేశాంగమంత్రినీ కలుసుకొన్నారు

శ్రీ నెహ్రూతో చైనాలో భారతరాయబారి శ్రీ పార్థసారథి భారత విదేశాంగశాఖ సంయుక్తకార్యదర్శి కె ఎల్ మెహతా సహాయకార్యదర్శి వి వి పరంజపీ కూడా వెళ్ళారు చైనా నాయకులు భారతీయ అతిథులతో కలిసి భోజనంచేశారు

కృష్ణానదికి ఉధృతంగా వెల్లువ: తీరగ్రామాలనేకం ముంపు

ఇబ్రహీంపట్నంనుంచి పరిటాలా దాకా సముద్రంలావరద: వేలఎకరాల్లో పంటధ్వంసం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) విజయవాడ, జూలై 17

కృష్ణానది ఇంకా పొంగుతున్నది. నేటి మధ్యాహ్నానికి నీటిమట్టం 18 5 అడుగులుగా వుంది. ఇప్పటి సూచనలనుబట్టి ఈ సాయంకాలానికి ఇంకా పెరగవచ్చునని తెలుస్తున్నది

ఇబ్రహీంపట్నంవద్ద వరద ప్రవాహం దృశ్యం భయంకరంగా వుంది. విజయవాడ-హైదరాబాదు రోడ్డుమీద ఇబ్రహీం పట్నంనుంచి పరటాలవరకు అయిదు మైళ్లదూరం జలమయంగా వుంది. పదిగ్రామాలు మునిగిపోయాయి

దివి తాలూకాలోని పులిగడ్డ అక్విడెక్టుమీద రెండు అడుగుల ఎత్తున నీరు ప్రవహిస్తున్నది ఎనిమిది లంక గ్రామాలతో రాకపోకలన్నీ బంద్ అయినాయి కొన్ని వేల ఎకరాలలోని లంకభూములలోని అన్ని మెట్టపంటలు, పొగాకు పంట పూర్తిగా ధ్వంసమై పోయాయి దివి తాలూకాలో 16 గ్రామాలకు తీవ్రమైన నష్టం సంభవించిందని, వేలకొలది కుటుంబాలు తమ ఇండ్లను, పదిలపెట్టారని వార్తలు వచ్చాయి అక్కడ సుమారు 10 వేల ఎకరాలలోని మొక్కజొన్న, నువ్వులపంటలు వరలకు గ్వంపమైపోయినట్టు తెలియవచ్చింది

జయవాడవద్ద కృష్ణలంకకు పెద్ద వరదదెబ్బ తగిలింది పేద్ద పాకలు పడిపోయాయి అక్కడనుంచి 250 కుటుంబాలను పట్టణంలోకి తీసుకువచ్చి పాఠశాలలలోను, సత్రాలలోను వుంచారు

గత రాత్రి కురిసినవర్షం ఆందోళన కలిగించింది ఏటికట్టలమీద వున్న కుటుంబాలను గురించి ఆందోళన కలిగిస్తున్నది

కృష్ణలంకనీటిలో పాములు విరివిగా కనపడుతున్నాయి

పుదపాలకసంఘం, సి డబ్ల్యు డి రెవెన్యూఅధికారులు ట్రాక్టర్లు, పడవలతో అత్యవసరంగా ఈకుటుంబాలను ఖాళీచేయడానికి తోడ్పడారు. ఇరువైపులవేసిన కొత్త ఏటి కట్టలమీద నీటి జాలు పడ్డట్టు తెలుస్తున్నది

ఇబ్రహీం పట్నంలో ముప్పాతిక వంతు గ్రామాన్ని ఖాళీ చేశారు మిగిలినవారు వదలి రావడానికి ఇష్టపడలేదు ఖాళీ చేసిన కుటుంబాలవారు చాలామంది ఏటిగట్టున ట్రంకు రోడ్డుమీద బసచేసి, వంట చేసుకుంటున్నారు

జిల్లా కలక్టరు కన్వీనరు పౌర సహాయక సంఘం నిన్న పాయంకాలం ఏర్పడింది వరదలవల్ల ఖాళీచేసి ఇక్కడకు వస్తున్న వారికి భోజన, నివాస వసతులు చూపడానికి వీరు శ్రద్ధ వహిస్తున్నారు ప్రస్తుతానికి జిల్లా కలక్టరు తన విచక్షణాధికారంకిందవున్న నిధితో వీరికి భోజన వసతులు చేస్తున్నారు.

1908 లో అత్యధిక నీటిమట్టం రికార్డు చేయబడినది. (23 5 అ॥) ఇక సంవత్సరం నీటిమట్టం 17 7 అడుగులు వున్నది 1949 లో నీటిమట్టం 21 10 అడుగులకు చేరగానే పడిగట్లను పటిష్టం చేశారు కనుక వాటి కెటువంటి ప్రమాదమూ వాటిల్లదు గండ్లు పడినట్లు, గట్లు కూలిపోయినట్లు ఎక్కడనుంచీ వార్తలు వచ్చియుండలేదని పి డబ్ల్యు

(5 వ పేజీ చూడుడు)

విశ్వామిత్ర వరదల్లో బరోడాపట్నంముంపు

అకస్మాత్తుగా వరద: వీధుల్లో రొమ్ములలోతు నీరు: పాఠశాలలు, ఫ్యాక్టరీలు బంద్

బరోడా, జూలై 17

నగరమధ్యంలో ప్రవహిస్తూ నగరాన్ని రెండుగా విభజించే విశ్వామిత్ర నదికి నేటి ప్రాతఃకాలం అకస్మాత్తుగా వరద తగిలింది ఎగువ ప్రాంతాలలో కురిసిన విపరీతవర్షాల మూలంగా ఇలా వరద వచ్చినట్లు తెలిసింది

నగరంలోని రెండుభాగాలను కలిపే వంతెన మునిగిపోవడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి నదికిరువైపులా నివసించే అనేక కుటుంబాలు సురక్షితప్రాంతాలకు వెళ్ళిపోయాయి కొన్ని పేటలలో రొమ్ములోతు నీరు నిలిచింది

జనరల్ ఆస్పత్రి ఆవరణలో నీరు ప్రవేశించేసరికి రోగులను క్రిందనుంచి పైఅంతస్తుకు మార్చారు నగరంలో బస్సు సర్వీసు ఆగిపోయింది విద్యాసంస్థలు, ఫ్యాక్టరీలు మూసివేశారు

ఉదయం 10 గంటలకు నది నీటిమట్టం క్రమంగా పెరుగుతున్నది ఇంకా అనేక ప్రాంతాలను వరదనీరు ముంచివేస్తోంది సహాయ బృందాలను సిద్ధంగా వుంచారు

ఇక్కడకు సమీపంలోవున్న అజ్వా మైనర్ రిజర్వాయరు తన మిగులనీటిని నదిలోకి వదలుతోంది. ఉదయం 10 గంటలకు రిజర్వాయరు నీటిమట్టం 211 అడుగులు. కెపాసిటీలెవెల్ 210 అడుగులు.

లాంక్‌షైర్ వద్ద రైళ్ళ ఢీ

5 గురి మృతి

మాంచస్టర్, జూలై 16. లీటన్‌వద్ద (లాంక్‌షైర్) ప్రయాణీకులతో నిండివున్న సముద్రప్రాంత రైలు కొకటి నేడు రైల్వేసిబ్బంది హెచ్చరికతో పస్తున్న రైలును గ్రుద్దుకొన్న ఫలితంగా 5 గురు చనిపోయారు సుమారు 50 మందికి గాయాలు తగిలాయి

శరీరదార్ఢ్య పోటీదారులకు జాతీయ బహుమతులప్రదానం

ప్రత్యేక ప్రావీణ్యంచూపేవారికి ఉద్యోగాలు కూడా ఇవ్వాలని జాతీయసదస్సు సిఫార్సు

ఉదకమండలం జూలై 17 ఏటా ఢిల్లీలో జరిగే శరీర దారుఢ్య ప్రదర్శన జాతీయ పోటీలలోని "త్రీ - స్టార్ విన్నర్స్"కు 50 జాతీయ అవార్డులను బహుకరించాలని శరీర దారుఢ్యజాతీయ సదస్సు సదస్సు నిన్న సిఫార్సుచేసింది ఆయా రంగాలలో ప్రత్యేక ప్రావీణ్యం గడించుకున్నవారికి రైల్వే, రక్షణ, తంతి తపాలాశాఖలలో ఉద్యోగావకాశాలు చూపాలని, స్కాలర్ షిప్పులు ప్రసాదించాలని కోరింది ఏటా స్వాతంత్ర్యోత్సవాల పందర్భంలో ఢిల్లీకి ఆయా రాష్ట్రాలనుంచి ఆహ్వానించబడే జూనియర్లు సీనియర్లు గ్రూపులో ఒక స్త్రీ వుండాలని, (మొత్తం 68 మంది వుంటారు) వీరిలో ఉత్తమ బల ప్రదర్శన గావించినవారికి జాతీయ అవార్డులు బహుకరించాలని సూచించింది

ఈ 50 అవార్డులు కాక పోటీలలో పాల్గొన్నందుకు కూడా బహుమతులివ్వాలని అభిప్రాయపడింది

విభిన్నవయః వర్గాలకు చెందిన వారికి ప్రస్తుతం జరిగే పరీక్షలు 1961-62, 62-63, లలో కూడా కొనసాగాలని, 15 ఏండ్ల వయస్సు నుంచి దరకాల వయస్సు వర్గాలు విభజించాలని సిఫార్సుచేసింది పరీక్షా కేంద్రాల సంఖ్యపై నిర్బంధాలు విధించరాదని ప్రతి రాష్ట్రానికి ఒక కార్యాలయం బాధ్యత వహించాలని తెలిపింది విద్యాసంస్థలలో సామాజిక కేంద్రాలలో మహిళా సంక్షేమ కేంద్రాలలో 16 ఎం ఎం ఫిల్మును ప్రదర్శించాలని వైఎం సి ఎ, భారతి సేవక సమాజ్, రాష్ట్రసాంఘిక సంక్షేమ మండలి, మొదలగు వాటి సహాయ సహకారాలతో శరీర దారుఢ్యం పెంపొందించే కార్యక్రమం గురించి బాగా ప్రచారంచేయాలని సిఫార్సులుచేసింది

మధ్యపెన్నా రెగులేటర్

హైదరాబాద్, జూలై 17: అనంతపురం జిల్లాలో పెనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం 1963-64 కల్లా పూర్తి కావలదని తెలుస్తున్నది పెన్నాకు సంబంధించిన ఈ పథకముక్రింద దక్షిణం, ఉత్తరం కాల్వలమీద రెగ్యులేటరును నిర్మిస్తారు మధ్య పెన్నా రెగ్యులేటరు పథకము నిర్మాణము నకు 186 లక్షల ఖర్చు అంచనా వేశారు

ఈ ప్రాజెక్టు, మొదటి దశలో దక్షిణ కాలవక్రింద 70,615 యకరాలు, ఉత్తరం కాలవక్రింద 13,500 యకరాలకు లాభిస్తుంది ఆయకట్టు నిర్ధారణ ఇప్పుడే ప్రారంభమైనందున ఆయకటు విస్తీర్ణం, గ్రామాల జాబితాలలో కొద్ది మార్పులు వుండవచ్చును

భాయీ సాబ్

"వెలఖరి జీతపురాళ్ళు ఎంత పనివారిగా వాడుకున్నా జీతరంగోజులు వాళ్ళు ప్రయాణం సత్యం దబ్బులురాని, నీ జాకీసయా పైసలతోతీర్చివేస్తా!"

ఓడినస్థానాలకు అభ్యర్థుల నిర్ణయం

మొత్తం 47 సానాల్లో 30 వరకూ అంగీకారం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 17 కడపాధారణ ఎన్నికలలో ఓడిపోయిన స్థానాలకు కాంగ్రెసు అభ్యర్థులనిర్ణయం ఏకగ్రీవంగా జరగవచ్చునని ఆశాభావాన్ని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మల్లిఖార్జున పళ్ళంరాజు నేడు వెల్లడించారు

శ్రీ పళ్ళంరాజు నిన్నరాత్రి ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికలసంఘం సభ్యులతో తమమధ్యనలో ఇష్టాగోష్ఠి సమాలోచనలు జరిపారు మొత్తము 47 స్థానాలకుగాను దాదాపు 30 స్థానాలకుఅభ్యర్థులనిర్ణయం విషయంలో అంగీకారము కుదిరినట్లు తెలుస్తున్నది

నేటి సాయంత్రము పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, ఆర్థికమంత్రి శ్రీ కొసు బ్రహ్మానందరెడ్డిగారలు సమావేశమై మొత్తము స్థానాలకు ఏకగ్రీవముగా అభ్యర్థులను నిర్ణయించే అవకాశాలను పరిశీలిస్తారు.

నేటిరాత్రి 8 గంటలకు జరిగే ప్రదేశ్ ఎన్నికలసంఘం సమావేశము జాబితాను పరిశీలించి అధిష్ఠానవర్గమునకు చేయవలసిన సిఫార్సులను నిర్ణయిస్తారు

మిగిలిన అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులు ఈనెల 31 వ తేదీవరకు ప్రదేశ్ కాంగ్రెసుకు దరఖాస్తులు పంపుకొనడానికి వ్యవధి వున్నది ఆగస్టు 15నుండి ఆగస్టు 31వరకు ఎన్నికలసంఘం సభ్యులు జిల్లాల్లో పర్యటించి తమ నివేదికలు ప్రదేశ్ కాంగ్రెసు సంఘానికి అందజేస్తారు బహుశా సెప్టెంబరు మొదటివారం ఈ మిగతాస్థానాలన్నింటికీ అభ్యర్థుల నిర్ణయం జరగవచ్చునని తెలుస్తున్నది

వాతావరణం

మద్రాసు, జూలై 17: రేపు సాయంత్రమువరకు తెలంగాణాలోని స్తబ్ధతముగ కొస్తా ఆంధ్ర ప్రదేశ్ లో స్థానికముగ వర్షపాతము వుంటుంది

19 ఉదయంలోగా కోస్తా ఆంధ్ర ప్రదేశ్‌లో అనేకచోట్ల రాయలసీమ, మద్రాసు రాష్ట్రములలో కొన్నిచోట్ల ఒక మోస్తరుగా వర్షించవచ్చును.

స్టయిలో చేతిగడియారములు

ప్రముఖదర్జీ పొందియున్న 'స్టయిలో' చేతి గడియారములు 21 జ్యాయలు, సినలైజ్డ్ లివర్ సోల్డుగోల్డు కేస్ స్టీల్ మెష్టల్ తగ్గింపు ధరలలో రు 150/- లకే లభించును. విద్యార్థులకు తగ్గింపు రేట్లలో విక్రయింపబడును గని & కంపెనీ, ట్రాంచీలు బెంగుళూరు

డాక్టరు అగుటకు!

మీ తీరిక వేళలలో పోస్టుద్వారా హోమియోపాతి వైద్యశాస్త్రం M D H డిప్లొమా ఇండియాలోని కొన్ని కాలేజీలనుండి పొందండి. వివరములకు బ్రాంచ్ సెక్రటరీ ఉచితంగా తెలుపబడ పొందండి

INDIA HOMOEO COLLEGE
Gol Bagh, (H-7), Amritsar

B V & SONS వారి Five Pandits Notes

1962 PUC & VII ఫారం తెలుగు నోట్సు 2-25
1962 PUC & VII ఫారం ఇంగ్లీషు నోట్సు 1-25
1962 PUC & VII ఫారం బాస్ డిక్టేట్సు సప్తపర్ణి నోట్సు 0-75
అమ్మకమునకు సిద్ధముగా నున్నవి
S S L C ఇంగ్లీషు గోల్డెన్ గైడు శ్రీ పల్లి పెంటు 1-8-61 తేదీ తర్వాత అందుబాటు పంపబడును
ఆర్డరుకు వి వి పి కో, రాజమండ్రి

వేలము నోటీసు

జాగార్లపనసాగర్ జాన్, విజయపురి కాలనీ, నల్గొండజిల్లా యందలి ఎర్రముదింగ్ సబ్ డివిజన్ నెం 1 కి చెందిన యీ క్రింద వివరించిన సామాన్లు వేలములో యీ క్రింద వివరించిన సామాన్లు విక్రయింపబడునని, యీ నోటీసుద్వారా తెలుపబడినది వేలము తేదీలు: 1961 జూలై 24, 25

(1) ఎర్రముదింగ్ మిషినరీకి చెందిన పాతపైపులు
(2) ఎర్రముదింగ్ మిషినరీకి చెందిన పాతపనికిరాని సామాన్లు

వేలము మరతులు కొనదలచినవారు మెకానికల్ సెం III డివిజన్ ఆఫీసు నుండి పొందవచ్చును.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు
మెకానికల్ డివిజన్ నెంబరు 3

గుంతకల్లు మునిసిపాలిటీ

టెండరు నోటీసు

మునిసిపాలిటీ: 1961-62 సం॥ లో కావలసిన మూడు పప్పులు చేయుటకు సీలు చేసిన టెండర్లు 25-7-61 తేదీ సా॥ 4 గంటలకు మించకుండా వేయనట్లు యీ ఆఫీసువారు పంపగోరడమైనది ఇందుకు నిర్ణయించిన టెండరు ఫారములు, గుంతకల్లు మునిసిపల్ ఇంజనీరు వారికి రొఖముగా ఒక్కొక్క టెండరునకు రు 1/- వంతున పనిదినములలో మునిసిపల్ ఆఫీసులో రొఖముగా చెల్లించి పొందవచ్చును సీలు చేసిన టెండర్లను కమిషనరు (అదేదినము సా॥ 4-30 గంటలకు, కంట్రాక్టర్లు లేక వారి ఏజెంట్లముందు తెరిచెదరు.

టెండరుపనివివరము: మునిసిపాలిటీకి సంవత్సరములకు 240 టిన్నుల కిరోసిన్ ఆయిలు పప్పులు చేయుట (సెలవు 20 టిన్నుల వంతున టిన్ను 1 కి 4 గాలనుల వంతున) ఎస్టిమేటు మొత్తము: రు 1500 డిపాజిటు మొత్తము రు. 75.

ఎస్ వి రంగనాయకులు
మునిసిపల్ కమిషనరు, గుంతకల్లు

ఆంధ్రప్రదేశ్ హెచ్ ఆర్ & సి. ఇ (పరిపాలన) శాఖ

కమీషనరువారి కార్యాలయము, హైదరాబాద్

నోటీసు దరఖాస్తు నెం: ఎం. పి 19/61 కి 3/10-7-61

1951, మద్రాసు హిందూ దేవాదాయ, ధర్మాదాయసంస్థల చట్టము (అక్టు 19 ఆఫ్ 1951) లోని 29 (1) నిబంధనల ననుసరించి నోటీసు

కెల్లూరు జిల్లా, నెల్లూరు తాలూకా, తోటపల్లి గూడూరు గ్రామములోని శ్రీశ్రీశ్వరస్వామివారి దేవస్థానం ట్రస్టీలు, సదరు దేవస్థానమునకు చెంది, తోటపల్లి గూడూరులో పున్న సర్వే నెం 442 లోని యు 4-29 ఎకరాల భూమిని వి కోదండరామిరెడ్డికి చెందియున్న సర్వే నెం 82/2A, 82/1, 81 లోని యు 4-37½ ఎకరాల భూమితో మార్చుకొనుటకు ఉద్దేశించారు మరి దరఖాస్తు చేసియున్నారు సదరు భూముల వివరములు క్రింది షెడ్యూలులో విపులముగా తెలుపబడియున్నవి. ఈ మార్పుదల విషయములో యెవరికైనా, అభ్యంతరములు మరియు సలహాలు ఉన్నయెడల అట్టివారు, వ్రాతమూలకముగా 15-8-61 తేదీన లేక అంతకుముందుగా చేరునట్లు ఈ కార్యాలయమునకు పంపగోరడమైనది

హైదరాబాద్, హిమాయత్ నగర్ లోని తమ కార్యాలయములో కమీషనరు వారు మధ్యాహ్నము 2 గంటలకు పై విషయమై విచారణ జరిపెదరు.

ఆబాదు ఎవరు పోటీకి నిలవకుండుటకు ఎన్నికపార్టీగా తీర్మానింపబడును

షెడ్యూలు

(ఎ) జరుపదలచిన వ్యవహారమువివరము: భూమి మార్పుదల.

(బి) పై వ్యవహారమునకు సంబంధించి భూమివివరాలు-అనగా సర్వే నెంబరు, విస్తీర్ణం & వగైరా.

"ఎ" షెడ్యూలు-వి. కోదండరామిరెడ్డికి చెందిన భూములు

భూమిపుండే గ్రామం పేరు, తాలూకా పేరు, జిల్లా పేరు.	సర్వే నెంబరు	విస్తీర్ణం	హద్దులు
తోటపల్లి గూడూరు,	82/2 ఎ	1-46	
నెల్లూరు తాలూకా,	82/1	1-18	
నెల్లూరు జిల్లా	81	1-73½	
		4-37½	

"బి" షెడ్యూలు దేవస్థానమునకు చెందిన భూములు:

భూములున్న జిల్లా, తాలూకా గ్రామం పేరు.	సర్వే నెం.	విస్తీర్ణం యాకరాలు	
do	422	4-29	కమీషనర్

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

పీస్ వర్కు టెండరు నోటీసు

ఈ క్రింద తెలిపిన స్పెసిఫికేషను నెంబరుకు సంబంధించిన పనికి టెండరు అని కవరుపై వ్రాసి, సూపరింటెండింగ్ ఇంజనీరు, కన్‌స్ట్రక్షన్, తెలంగాణా, ఎ పి ఎస్ ఇబి., 7-1-29 "మోజాజాహీ ఉస్మాన్" అమీర్ పేట, హైదరాబాదు-16 వారి అడ్రసునకు సీలు చేసిన టెండర్లు పంపగోరడమైనది.

క్రమ నెం	పనిపేరు	స్పెసిఫికేషను నెం	టెండరు ఫారము ఖరీదు	టెండరుతో చెల్లించవలసిన బయానా సొమ్ము
1	సెంట్రల్ డీసెల్ షెడ్, తిరుమలగిరి, (సికింద్రాబాద్) హైదరాబాద్ (ఎపి) పవర్ హౌస్ (బి) ఆయిల్ స్టోరేజ ట్యాంకులు పంపు హౌసు తో సహ, (సి) కూలింగ్ వాటర్ పాండ్సు పంపు హౌసుతో సహ, కట్టుట	C/10/61-62	రు 5-10	2-8-61 రు. 2,200/-
2	హైదరాబాద్, అమీర్ పేటలోని కన్‌స్ట్రక్షన్ స్టోర్సును, పనాతేవ నగర్ మరియు, హైదరాబాద్ సెంట్రల్ రైల్వే సైడింగు షెడ్సునుండి స్టోర్సు సామగ్రి రవాణా పనులు చేయుట	SE/C 1d/61-62	2-04	2-8-61 250/-

పూర్తి వివరములు యీ క్రింది సంతకము దారువారి ఆఫీసునుండి పొందవచ్చును. కావలసినవారు, సదరు టెండరు స్పెసిఫికేషన్ ఖరీదును మనియార్డరు ద్వారాగాని, నేరుగాగాని, యీ ఆఫీసు చీఫ్ అకౌంటువారికి చెల్లించిపొందిన మనియారరు రశీదుగాని లేక రొఖపు రశీదుగాని వారాలలోపే పొందవచ్చును

పోస్టులు, పోస్టల్ ఆర్డర్లు, పాంపులు అంగీకరింపబడవు

స్పెసిఫికేషనుకు చెల్లించిన సొమ్ము తిరుగు జమ యివ్వబడదు.

(సం) టి తిమ్మయ్య,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
కన్‌స్ట్రక్షన్, హైదరాబాద్

టెలిఫోన్: 2420
గ్రామ్సు Telenger

7 అ. 4 అం. దూకిన రష్యన్ బ్రమెల్

కొత్తరికార్డు: మాస్కోలో రష్యా, అమెరికా ఎథ్లెటిక్ పోటీలు

మాస్కో, జూలై 16:

నేడిక్కడ అమెరికా-రష్యా ట్రాక్ అండ్ ఫీల్డ్ పోటీలో సోవియెట్ ప్రముఖుడు శ్రీ ఎ బ్రమెల్ ఏడు అడుగుల నాలుగు అంగుళాల ఎత్తు దూకి మొత్తం ప్రపంచానికి కొత్త ప్రమాణం సాధించారు.

నేటి పోటీలో మరికొన్ని ప్రమాణాలుకూడా అధిగమించబడినవి

శ్రీ బ్రమెల్ మొదట, చివరిప్రయత్నంలో రికార్డు ఎత్తు దూకారు

అమెరికా ప్రముఖుడు శ్రీ జాన్ థామస్ ఏడు అడుగుల రెండు అంగుళాల ఎత్తు మాత్రమే దూకగలిగారు ఏడు అడుగుల నాలుగు అంగుళాలు పూర్తి చెయ్యడానికి అయన ప్రయత్నించారుకాని కుడికాలు పొడం తగిలి నందున ఆయన ఆటంకం భరించవలసెను

నేడు పురుషుల పోటీలో అమెరికా రష్యాను 120 111 పాయింట్లతో ఓడించింది

స్త్రీల పోటీలో రష్యా అమెరికాపై 68-59 పాయింట్లతో విజయమొందింది

పోటీగా కెలకొల్పబడిన ప్రపంచ రికార్డుల వివరమిది:

లాంగ్ జంప్-శ్రీ కార్ల్ లూయిస్ 27 అడుగుల 1½ అంగుళాలు

బ్రాడ్ జంప్ కుమారి టాట్యానా కోలేసా కాన్యా 21 అడుగుల మూడు అంగుళాలు

లెనిన్ స్టేడియంలో జరిగిన ఈ పోటీలను దాదాపు 60 వేల మంది తిలకించారు.

లేవటితో పోటీలు ఆఖరు

రత్నం చతురంగ పోటీలు

చెన్నపురి ఆంధ్ర మహాసభచే నిర్వహణ

మద్రాసు, జూలై 17:

చెన్నపురి ఆంధ్ర మహాసభ తమ సభా భవనంలో ఆగస్టు రెండవ తేదీనుండి రత్నం స్మారక చతురంగ పోటీలు నిర్వహిస్తున్నారు.

జూలై 31 వ తేదీ పాయింటాలు అడుగంటల వరకు ఎంట్రీలు స్వీకరింపబడగలవు ప్రవేశ రుసుం ఐదు రూపాయలు ఇతర వివరాలు మహాసభ కార్యదర్శి, 22 పురి ఆంధ్ర మహాసభ, వి కి హాలు, మద్రాసు మీదు అన్న చిరునామాకు లభించగలవు.

కృష్ణన్‌కు డస్సెల్ డార్ఫ్ ట్రోఫీ

డస్సెల్ డర్ (పశ్చిమ జర్మనీ), జూలై 16 నేడిక్కడ అంతర్జాతీయలాన్ టెన్నిస్ టూర్నమెంటు పైనలలో భారత్ ఛాంపియన్ శ్రీ రామనాథన్ కృష్ణన్ ఆస్ట్రేలియా ఆటగాడు జార్జి ఫిలిప్స్ మూరీ ను అతి సులభంగా ఓడించి నేగాడు.

40 నిమిషాలు మ్రమే పట్టిన ఈ మ్యాచీలో కృష్ణన్‌కు 6-1, 6-2 గేములతో విజయం సిద్ధించింది

డేవిస్‌కప్ అమెరికా మండలం

పెయింట్ బ్రాంచీ జూలై 16 డేవిస్‌కప్ అమెరికా మండలం పోటీలో అమెరికా ఈ క్వాడార్ పై మూడు మ్యాచీల ఆధిపత్యం వహించి మండలం పైనలలో స్థానం సంపాదించి నట్లయినది.

పశ్చిమ బెంగాల్ సినిమా సిబ్బంది సమ్మె

కనీస వేతనాలు అమలు జరుపనందుకు నిరసన

కలకత్తా, జూలై 15: పశ్చిమ బెంగాల్ లోని దాదాపు 400 సినిమా హాళ్ళలో పని చేస్తున్న రమారమి 11000 మంది ఉద్యోగులు గతసంవత్సరం ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనాలు అమలు జరుపనందుకు నిరసనగా శుక్రవారం నుండి సమ్మె చేస్తున్నారు.

ఈ సందర్భంగా గానీ విన్నటి మండే 150 మంది ఉద్యోగులు నిరసన దీక్ష ప్రారంభించారు కొందరు సినిమాహాళ్ల యజమానులు కనీస వేతనాలు అమలు జరుపటానికి నేడు అంగీకరించారని పశ్చిమ బెంగాల్ కలకత్తా ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ హాఫ్ ఘటర్జీ నేడు ప్రకటించారు అయితే ఇంకా అత్యధిక సంఖ్యాకులైన యజమానులు అందుకు అంగీకరించటం లేదని అయన అన్నారు.

పోలియో వ్యాధి నివారణకు మందు

వరంగల్లుపట్లు నిర్లక్ష్యం

వరంగల్ జూలై 18: వరంగల్ పట్టణంలో ఇంతవరకు పోలియోవ్యాధి నివారణకు మందు పరిపాలకులేదని తెలిసింది సెదురుగా ఈవ్యాధి ఈప్రాంతంలో పోకుకున్నా పెద్దఎత్తున వ్యాపించ నందున ప్రభుత్వాధికారులు అప్రమత్తమైనట్లు చెప్పుకుంటున్నారని తెలియవచ్చింది.

వరంగల్ పురపాలక సంఘానికి రెండువేల డోసుల మందు సరఫరా జరిగిన మంగళ కేవలం పదంతే గాని నిజం కాదనీ, పురపాలకసంఘం ఆరోగ్యశాఖ ప్రతివారం దీనినిగూర్చి రిపోర్టులకై పంపుతున్నదని దయ్యపుచేయగా తెలియవచ్చింది. మందుజాగ్రత్త దృష్టిగా యీ మందు సరఫరాచేయాలనే ప్రభుత్వోద్దేశ మైనప్పటికీ, ఈమందు కావలసినవారు హైదరాబాద్ నుండి తెచ్చుకొనవలసి వస్తున్నది.

హన్మకొండ, జూలై 16: శ్రీ భూపతి రాయ స్వామివారి రథ చక్రాలు సరిగా పనిచేయనందునపడి వారాలకిందట బజారుమధ్యన పడిపోయాయి. పూర్తి మరమ్మత్తుల నిమిత్తం వానిని మామూలుగా భద్రపరిచేచోటికి ఇప్పుడు తరలించారు.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

మందలూరు లోకోషెడ్ వద్ద 1961 సెప్టెంబరు 15 వ తేదీనుండి 1963 సెప్టెంబరు 14 వ తేదీవరకు గల (24) నెలల కాలములో ఫ్యూయల్ హాండ్లింగు పనులకు సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి.

2. టెండర్లు సీలుచేసిన కవర్లలో నిర్ణయించిన ఫారములపై వాటాలు చేసి కోవలసిన సదరు ఫారములు కావలసిన వారు వారి ఖరీదు క్రింద అయిదు రూపాయలుమాత్రం (రు 5 సొమ్ము రూపేణా స్థిరంగాని తిరుగు మారదు) డివిజనల్ మేనేజర్, దక్షిణరైల్వే, గుంతకల్లు వారికివద్ద చెల్లించి పొందిన రశీదు వాటాలుపరిచి, డివిజనల్ మూపరింటెండెంటు (మెకానికల్) గుంతకల్లువారి నుండి పొందవలెను

3. సీలుచేసిన టెండర్లు డివిజనల్ సూపరింటెండెంటు (మెకానికల్), గుంతకల్లు వారికి 1961 ఆగస్టు 18 వ తేదీ సా॥ 3 గం॥ (15 గంటలు)లకు దాఖలు చేసికొనవలెను

4 కంట్రాక్టరు కావలసిన ఎర్నెస్టు సొమ్ము (టెండరు డిపాజిటు)రు 3000 (మూడువేల రూపాయలు) మాత్రము, ఈ సొమ్మును 1961 ఆగస్టు 18వ తేదీ సా॥ 12 గంటలలోగా టెండర్లకు టెండరు ఫారములో తెలిపియున్న జనరల్ కన్‌స్ట్రక్షన్సులోని రివ క్లాసులో నిర్ణయింపబడియున్న పద్ధతి ప్రకారం చెల్లించవలెను

5 టెండర్లు 1961 ఆగస్టు 18 వ తేదీన సా॥ 4-30 గంటలకు (16-30 గం॥) అప్పటిలో హాజరై యున్న టెండరర్లు లేక వారి అధికారముపొందిన ప్రతినిధులయొక్క సమక్షమున డివిజనల్ సూపరింటెండెంటు (మెకానికల్) గుంతకల్లు వారిచే తెరువబడును

6 డివిజనల్ సూపరింటెండెంటు, గుంతకల్లువారు, కాళీలేక టెండర్లలో ప్రతి టెండరునుగాని లేక యే టెండరునుగాని యే కారణములు తెలుపకనే నిరాకరింపగల అధికారము రిజర్వుచేసి కొనియున్నారు

డివిజనల్ సూపరింటెండెంటు
13-7-61 | గుంతకల్లు

స్వతంత్రపార్టీ ఎన్నికల ప్రణాళిక

రాజాజీచే తయారు:

ఈ మాసాంతానికి సిద్ధం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

బెంగుళూరు, జూలై 15: స్వతంత్రపార్టీ ఎన్నికల ప్రణాళిక రాజాజీ తయారుచేస్తున్నారని, ఈ మాసాంతానికి సిద్ధమవుతుందని శ్రీ కె యం లోబో ప్రభు నేడిక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో చెప్పారు. మైసూర్ రాష్ట్రానికి ఉద్దేశించిన స్వతంత్రపార్టీ ఎన్నికల ప్రణాళికలోని ముఖ్యాంశాలను—భూసంస్కరణలు ముఖ్య నీటిపారుదల, చిన్న బ్యాంకుల విలీనం, విద్యుత్ ఉద్యోగసమస్యల పరిష్కార చర్యలు, సాంకేతిక కళాశాలల్లో విద్యార్థుల ప్రవేశము, మంగళూరు రేవు, పరదేశ వల్ల కల్గిన విపరీతనష్టము-పార్టీ రాష్ట్ర విభాగం కార్యకర్తలు వివరించారు

"భూసంస్కరణలబిల్లువల్ల అధికారం పెరిగి, తద్వారా కాంగ్రెసు పార్టీ స్వప్రయోజనాలకు పెరపడడం మాత్రమే జరుగుతుంది. కౌలుదార్లకు శాశ్వతహక్కులు, భూములకు జ్యాయమైన నష్టపరిహారం చెంటనే చెల్లిస్తే వ్యవసాయదారులకు, క్వచిపాయోత్పత్తి ఎక్కువ మేలు జరుగుతుంది భూసమీకరణ శాసనాన్ని యథాతథంగా అమలు జరపడంద్వారా భూమిలేని వారికి భూమిని పంచి పెట్టేందుకు మిగులు భూమిలేదు ఇలాంటివ్యర్థం భూసంస్కరణలబిల్లు చాలా చిక్కులను తెస్తుంది తేరళ తమిళనాడు రాష్ట్రాలలో చేసిన యిలాంటి శాసనాలపై సుప్రీంకోర్టులో రిట్ పిటీషను వేశారు పిటిషన్లలోని "లాపాయింట్" తేలనిదే భూసంస్కరణల బిల్లును మైసూర్ అమోదించి అమలుజరిపితే ప్రజలకు కష్టనష్టాలు కలుగుతాయి భూసమీకరణ నిర్లక్ష్యం సూత్రాన్ని స్వతంత్రపార్టీ వ్యతిరేకించింది

వరదబాధితుల పరిహారం చర్యలలో ప్రభుత్వాధికార్లవల్ల, భూములను కోల్పోతే తగిలాలనికి ప్రాధాన్యత నివ్వాలి మైసూర్ ప్రదేశ్ కాంగ్రెసుకు బదులు నిధుల పేరగుపు అన్ని పార్టీలతో కూడిన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని స్వతంత్రపార్టీ కోరుతున్నది

నిరుద్యోగసమస్య తీవ్రంగా చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసిన పథకాలు జయప్రదం కాలేదు తక్కిన ప్రాంతాల్లో లన్నిటికంటే మంచిదు గా పూర్తి ఉద్యోగావకాశాలను కల్పించాలి. దీన్ని ప్రభుత్వం ఒక్కటే పాటించలేదు గనుక గృహనిర్మాణాలు, భవన పరిశ్రమల స్థాపన మొదలైన పనులను నిర్వహించేందుకు ప్రయివేటు సంస్థలకు బదిలీలు, బుణాలు యివ్వాలని, స్వతంత్రపార్టీ కోరుతున్నది ఇందువల్ల గ్రామీణ-పట్టణ ప్రాంతాలలోని జీవన స్థితులలో అసమానత తొలగుతుంది.

బొంబాయిలో మూడిరి మెడికల్ కాలేజీల్లో విద్యార్థుల ప్రవేశ విషయంలో పున్న అసంతృప్తిని పోగొట్టాలని పార్టీ కోరుతున్నది. కొలువు దినాలను తగ్గించి, టీచర్లకు మంచి జీతాలు యివ్వాలి

చిన్న బ్యాంకులను "షెడ్యూల్" కారణంగా పెద్ద బ్యాంకులతో బలవంతంగా విలీనం చేయడాన్ని స్వతంత్రపార్టీ వ్యతిరేకిస్తున్నది ఇది ధనం ఒకేచోట చేరకుండా చూడాలన్న ప్రభుత్వ విధానం చిన్న బ్యాంకుల డిపాజిట్లు, ఆస్తుల విలువను ఇలాంటి విలీనం తగ్గిస్తుంది. ఇందువల్ల చిన్న పెంకాల్ల పొదుపు విధానం ఉద్దేశం చెడింది

మద్యనిషేధం అమలును స్వతంత్రపార్టీ తీవ్రంగా వ్యతిరేకించింది, వ్యతిరేకిస్తుంది మరాను.

కారును నిర్లక్ష్యంగా నడిపిన ఎం ఎల్. ఏ కు కారాగారశిక్ష

బొంబాయి, జూలై 14: కారును నిర్లక్ష్యంగా నడిపి ఒకబాటసారిని దుర్మరణంపాలు చేసినందుకు సుజరాతు కాంగ్రెస్ సభ్యుడు, శ్రీ చిమన్‌లాల్ వాడీలాల్ షాకు ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు ఆరు నెలల సామాన్య కారాగారశిక్షను విధించారు ఆశిక్షను నేడు బొంబాయి హైకోర్టుజడ్జీ, శ్రీ చితాలే ఒకనెల సామాన్యశిక్షకు తగ్గించారు. మేజస్ట్రేటు విధించిన రు 500 ల జరిమానాను జడ్జీకూడా అమోదించారు.

శ్రీ షా, 1959 అక్టోబరు 30 వ తేదీ రాత్రి రోడు దాటుతున్న ఒక బాటసారిని తన కారును గుర్తించగా అతను మరణించాడు శ్రీ షా తాను నిర్దోషుల మని వాదించారో

శ్రీ షా వయస్సు 59 సంవత్సరాలు వారు సుజరాతీ దినపత్రికా 'ప్రజాతంత్ర', మరాఠీ దినపత్రికలు 'ప్రజామిత్ర' యజమానులు, సంపాదకులు

ఆఫ్రికనపై బాష్పవాయు ప్రయోగం

ఎన్‌డోలా, ఉత్తర రొడీషియా, జూలై 16: తమ వారాంతాన్ని యిక్కడ, కిత్వేలోను కడు పుతూ టీర్ హాల్స్‌లోపున్న ఆఫ్రికన్ తిరుగుబాటు దారులను చెదగొట్ట దానికి పోలీసులు బాష్పవాయు ప్రయోగం చేశారు

30 మంది ఆఫ్రికనులను వారు అరెస్టు చేశారు. వారిలో 10 మంది ఎన్‌డోలా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 6; మ॥ 1-50; సా॥ 7
ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1-30 సా॥ 6; రా॥ 9]

బుధవారం, జూలై 19

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6.30 సుప్రభాత్ 6-35 భక్తి రంజని త్యాగరాజ సంకీర్తనలు 6-55 కార్యక్రమ వివరణ 7.15 బి బాల సుబ్రహ్మణ్యం భాగవతర్ 7-45 సంగీత శిక్షణ 8.15 హిం॥ వా॥ 8.30 హిందూస్థానీ సంగీతశిక్షణ:

మ॥ 11.40 ఉన్నత పాఠశాలలకు (తెలుగు) 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడ కేంద్రం) 1 సుహిత సమాజం 1-30 కి ఎస్ రామలింగం సితార్ 2 బి బి కె 2-10 ఉ॥ వా॥ 2.30 బి బి కె

సా॥ 6 స్థానిక ప్రసారములు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ఉర్దూలో కదంబ కార్యక్రమం 7-15 ప్రసంగం (హిందీ) 7-30 శ్రోతల కోరికపాటలు 8 లయతిప్పిన మనుష్యులు జాతీక 8-45 కి ఎస్ రామలింగం: సితార్ రాగ్ హంసధ్వని 9-15 ఉ॥ వా॥ 9.50 బృందగానం 10 కి. ఎస్ రామలింగం: సితార్ రాగ్ శివరంజని 10-15 సుబ్బు సంగీత 10.30 వాతావరణ సూచన

హైదరాబాదు (బి)

(49.02 మీటర్లు)

ఉ॥ 6.30 ఎ బి కె

(42.02 మీటర్లు)

మ॥ 11-40 ఎ బి కె 12-10 కర్నాటక విద్యాసుధ 12.30 ఎ బి కె 2 వి. కాలసుబ్రహ్మణ్యం భాగవతర్

(60.12 మీటర్లు)

సా॥ 6 ఎ బి కె 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7.15 గ్రామస్థుల కార్యక్రమం 7.30 ఎ బి కె 9-15 సంగీత పాటక గీతాలు జేలు కుంజమ 9.30 ఎ బి కె 10.30 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6.30 సుప్రభాతం 6-35 భక్తి రంజని (హైదరాబాదు రిలే) 6-45 ప్రసార విశేషాలు 7-15 హైదరాబాదు బి కె 7-45 సంగీత శిక్షణ 8-15 హిం॥ వా॥ రాలు.

మ॥ 11.30 లలిత సంగీతం 11.40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాదు రిలే) 12.10 వీణ: విలయ విద్వాంసుడు 12-30 కార్మికుల కార్యక్రమం 1.00 మహిళా సమాజం (హైదరాబాదు రిలే) 1-30 శిష్ట సర్వశాస్త్రి బయోలిన్

సా॥ 6.00 స్థానిక ప్రసారములు 6-05 ప్రాంతీయ వా॥ 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 పొన్నూరిలు పాటలు 7-45 లలిత సంగీతం: చిత్తూరు వి. జయరాం 8.00 వాటిక (హైదరాబాదు రిలే) 8-30 ఎ ఐ ఆర్ వాద్యబృందం 8-45 నిన్నటి సంగీత సంప్రదాయాలు 9-15 లలిత సంగీతం: చిత్తూరు వి జయరాం 9-30 ఢిల్లీ నుండి రిలే 9-50 శిష్ట సర్వశాస్త్రి బయోలిన్ 10-30 ప్రసార సమాప్తి

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-55 సుంకళ్లగానం 7 తుది ప్పాడిల్ గళి 7-10 నేటి కార్యక్రమ వివరణ (తమిళం) 7-15 కి వా॥ 7-30 బి ఎస్ కాలసుబ్రహ్మణ్యం కి మధుర గీతం

12-30 మాధ్యమిక పాఠశాలలకు 1 పెణ్ణులగం శ్రీనివాస (తిరుచ్చి రిలే) 1-30 గానమంజరి 1-40 హిం॥ వా॥ 1-50 గీతమంజరి 2 కి వా॥ 2-10 ఉన్నత పాఠశాలలకు.

సా॥ 5-30 లక్ష్మీలోకసుబ్రహ్మణ్యం వీణ 6 05 ప్రాంతీయ కొయిదిగళ్ 6-15 గ్రామస్థులకు (తిరుచ్చి రిలే) 7-15 వా॥ 7 30 శ్రీ అరంగం, ప్రత్యేక కార్యక్రమం 7 45 ఎల్లా కాలల్ (తిరుచ్చి రిలే) కి కుప్పాకర్ సదస్సు అరిపాంబళవన్ 8 30 కె ఎస్ రుక్మిణి వెంకటాచలం 9 కి ఎమ్ గోవిందరాజ పిళ్లై 9-30 కాట్య సంగీతం 9-45 తిరువాతవూరుదాసన్ ఎ అన్నామలై కాదమ్బరం 10-30 వాతావరణ సూచన

మద్రాస్ (బి)

(211.8 మీటర్లు)

ఉ॥ 6 55 సుప్రభాత్ ఎ బి కె, 7-15 వాద్యగోష్ఠి, 7-30 ఎ బి కె,

మ॥ 12.00 కార్మికుల కార్యక్రమం (తమిళం) 12-30 ఎ బి కె, 1-00 కదంబం, 1 40 గీతమంజరి, 2-00 మధుర గీతం, 2-10 ఎ బి కె,

సా॥ 5 30 పాశ్చాత్య సంగీతం, 5-50 స్థానిక ప్రసారములు, 6 05 ఎ బి కె, 6-15 కార్యక్రమ వివరణ, 6-20 కదంబం, 7-15 బృందగానం, 7-30 రాగవిశిక్షణ 7-45 నిత్య జీవితములోకళ 8-00 లక్ష తిప్పిన మనుష్యులు పాటక (హైదరాబాద్ కేంద్రం) 8-30 ఎ బి కె, 9-25 వాద్య సంగీతం, 9 45 పాశ్చాత్య సంగీతం, 10-30 ప్రసార సమాప్తి

నదీజలాల పంపిణీ

కర్నాటక కాంగ్రెస్ అధ్యక్షుని సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

బెంగుళూరు, జూలై 18: కృష్ణానదీ పరిహితప్రదేశంలో ఎగువన ఉన్న మెట్టభూములు ఇవ్వబ్రాంతాలకు నదీజలాల పంపిణీ విషయంలో ప్రథమ విషయంలో ప్రథమప్రాధాన్యత లభించాలని ఈ ప్రాంతాలలో కొన్ని కర్నాటక్‌లోను కొన్ని మహారాష్ట్రలోను ఉన్నాయనీ కర్నాటక ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎస్ నిజలింగప్ప నేడు ఆంధ్రపత్రిక ప్రతినిధితో జరిపిన ప్రత్యేక గోష్ఠిలో తెలియచేశారు

కుల్బర్గాలో జరిగిన మైసూర్ ప్రదేశ్ కాంగ్రెస్ సంఘసమావేశంలో పాల్గొని నేడు బెంగుళూరుకు తిరిగివచ్చిన శ్రీ నిజలింగప్ప నదీజలాల పంపిణీలో ఇవ్వబ్రాంతాల ప్రాధాన్యతకు తరువాతనే ఇతర విషయాలన్నీ అని ఉద్ఘాటించారు

కృష్ణా గోదావరి నదీజలాల విషయములో ఆ జలాలు ఏ రాష్ట్రానికి చెందాలనేది నిజానికి కాకపోతే, నీటి ఎద్దడి అధికంగా ఉన్న ఏ ప్రాంతాలకు జలాలను పంపిణీ చేయాలన్నదే ప్రశ్న అని శ్రీ నిజలింగప్ప అభిప్రాయపడ్డారు మద్రాసు, బొంబాయి హైదరాబాదులలో 1951 జనాభా సంవత్సరంలో జరిగిన ఒడంబడికకు మైసూరు బద్ధమై ఉందనటానికి వీలులేదనీ కనీసం ఆ ఒప్పందాన్ని భంగపరిచినట్టుగా మాత్రం జరుగకూడదని శ్రీ నిజలింగప్ప అన్నారు.

నదీజలాల పంపిణీలో ఇవ్వబ్రాంతాల ప్రాధాన్యత సూత్రం కృష్ణాగోదావరీనదులకే కాక కావేరినదికి, ఆంధ్ర రాష్ట్రీయ నదీజాలాల కాలవాలపైన ఇతర నదులన్నిటికీ వర్తించాలని శ్రీ నిజలింగప్ప అన్నారు.

ఈ విధపైన ఏర్పాటు జరిగే పక్షములో ఆంధ్రప్రదేశ్ లో నిర్మించబడిన జల, విద్యుత్ ప్రణాళికలు ఇంకా ఆరంభదశలోనే ఉన్నందున ఆంధ్రప్రదేశ్‌కు దెబ్బతీసలదని శ్రీ నిజలింగప్ప అన్నారు

ఢిల్లీని ప్రత్యేక రాష్ట్రంగా చేయాలి

స్థానిక కాంగ్రెసువాదుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూలై 16: కేంద్ర పాలిత ప్రాంతమయిన ఢిల్లీని తిరిగి ఒక రాష్ట్రంగా మార్చి ఢిల్లీ కాంగ్రెస్ సమితి పక్షపాతులు ఢిల్లీ కాంగ్రెసు వాదులు నేడిక్కడ ఒక పత్రికా సమావేశంలో కోరారు

త్వరితగతిని అభివృద్ధి చెందుచున్న ఢిల్లీ ప్రాంతం నేడు ఎదుర్కొంటున్న సమస్యలపత్వర పరిష్కారానికి ప్రాంతీయపాలనా వ్యవస్థ మారాలని తీర్మానించారు. కేంద్రప్రభుత్వ ఉద్యోగులు ఇక్కడ ఎక్కువ కావటం వల్ల ఢిల్లీ ప్రజలకు బాధ్యతలు పెరుగుతుందని తెలియజేసిన శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, యిటీవలి ప్రసంగాన్ని పేర్కొంటూ, ఢిల్లీ మహా సీమాపాలన్ తో సమానంగా పెంచాలని తీర్మానంలో కోరారు.

ఢిల్లీ కార్పొరేషన్ సభ్యులకు ఎక్కువ అధికారాలనిస్తూ కార్పొరేషన్ చట్టాన్ని సవరించాలనికూడా అధ్యర్థించారు సమావేశంలో పార్లమెంటు సభ్యుడు శ్రీ చౌధురి బ్రహ్మప్

శ్రీశైలం రాచబాట ప్రక్కన శ్రీ శృంగేరీ స్వాములవారు వృక్షారోపణ చేస్తున్నారు



వదాన్యులకు విజ్ఞప్తి: ఉదారంగా విరాళాలిచ్చి నిధి సేకరణను జయప్రదం చేయండి

"శ్రీశైల శిఖరం దృష్ట్వా పునర్జన్మ న విద్యతే" అన్నారు. దర్శనమాత్రముననే మానవులకు మోక్షము ప్రసాదించునట్టి క్షేత్రము శ్రీశైలం. అట్టి క్షేత్రమును పునరుద్ధరించాలని నిశ్చయించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము గత ఏప్రిల్‌లో శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జునస్వామి ఉద్ధరణ సంఘమును ఏర్పాటుచేశారు. ఈ సంఘమువారు జులై 7 వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య అధ్యక్షతను సమావేశమై శ్రీశైల మహాక్షేత్ర జీర్ణోద్ధరణ నిధికి 12 లక్షల రూపాయలు వసూలుచేయాలని నిశ్చయించి ఉదారముగా విరాళాలు ఇప్పించవలసిందిగా ప్రజలకు, ప్రజాసంస్థలకు విజ్ఞప్తిచేశారు

ఉద్ధరణసంఘంవారి అభ్యర్థనను పురస్కరించుకొని ఉదితాభక్తిని ఈ కార్యక్రమంలో పాల్గొనాలనే సంకల్పముతో విరాళాల వసూలుకు తోడ్పడి, విరాళాలు ఇచ్చిన భక్తుల పేర్ల ప్రచురణకు 'ఆంధ్రపత్రిక' అంగీకరించింది.

ఆంధ్రప్రదేశ్ పునరుజ్జీవనమునకు మూలపురుషులైన దేశోద్ధారకులు శ్రీ కాశీనాథునివానాగేశ్వరరావుపంతులుగారు శ్రీశైలంతోసహా అనేక దేవాలయాల పునరుద్ధరణకు కృషి చేసి వున్నారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి విజ్ఞప్తిని పురస్కరించుకొని ఉదారముగా విరాళాలు ఇచ్చి పవిత్రము దేశోద్ధారకుని ప్రియతమము అయిన ఈ కార్యక్రమమును జయప్రదము చేయవలసిన బాధ్యత ఆంధ్ర మహాజనులమీద ఉన్నది

నేటి విరాళాలు

మద్రాసు, జులై 17 — శ్రీశైలభ్రమరాంబామల్లికార్జున స్వామి పునరుద్ధరణ నిధికిగాను 'ఆంధ్రపత్రిక' కార్యాలయానికి నేడు చేరిన విరాళాలు

శ్రీ డి సంజీవయ్య రు నవై ముఖ్యమంత్రి	116-00
,, పి రంగారెడ్డి ప్రణాళికామంత్రి	1116 00
,, మద్దూరి సుబ్బారెడ్డి ఎం ఎల్ సి కర్నూలు జిల్లా	116 00
శ్రీ అడివి రామారావు	116 00
,, ఎస్ సుబ్బారాయుడు అసిస్టెంట్ కమీషనర్ మతాదాయ శాఖ, కర్నూలు	116-00
,, అల్లూరి సత్యనారాయణ రాజు (పబ్లిక్ వర్క్స్ మంత్రి)	116-00
శ్రీమతి అల్లూరి అన్నపూర్ణాదేవి	116-00
,, బి సీతారామారావు నియో మైసూర్ కఫే హైదరాబాద్)	116-00
,, పెండెకంటి వెంకటసుబ్బయ్య ఎం పి బనగానపల్లె	116 00
,, ఎల్ వెంకటకృష్ణ అయ్యర్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు	100-00
,, కోటపాటి రోశయ్య రాజంపేట	58-00
,, పింగళి నాగేంద్రరావు మద్రాసు	25-00
శ్రీ రామకృష్ణా రైస్ అండ్ గ్రౌండ్ నట్ ఆయిల్ మిల్స్ మహబూబ్ గంజ్ బ్రాంచి, హైదరాబాదు	25 00
,, నామ సూర్యనారాయణ మూర్తి హైదరాబాదు	16-00
,, ఎం శివనారాయణ హైదరాబాదు	12-00
,, వర్సెం వెంకటరామయ్య హైదరాబాదు	11 00
,, కే నాగదానప్ప అండ్ కంపెనీ జమ్మలమడుగు	11-00
,, పి సుబ్బారెడ్డి ప్రొద్దుటూరు	10-00
,, ఎస్ పి శర్మ మేనేజర్ విజయాఎక్చర్ స్తిమ్మ	10
శ్రీమతి తలమంచి చెన్న బస వమ్మ నాగలింగంగారి భార్య తెనాలి	10 00
,, పాలుట్ల పాలంకయ్య గుంటూరు	10-00
,, బి పి మద్దులశాతయ్య చెట్టి కర్నూలు	10-00
,, బి రామారావు అనంతపురం డిపో మద్రాసు	10-00
,, మాధవపెద్ది సత్యం మద్రాసు	10-00
,, బచ్చు సుబ్బారావు మద్రాసు	5 00
,, కురుచేటి జయరాంగుప్త	5-00
,, బచ్చు నాగేశ్వరరావు	5-00
,, మద్దుల విష్ణువర్ధనరావు	5-00
,, వి వెంచురామయ్య కాళహస్తి	5 00
,, మండల అంజయ్య కంచికచర్ల	5 00
,, బందుచోడి లక్ష్మాజీ ఏలూరు	5 00
శ్రీమతి బందుచోడి అనసూయాబాయి ఏలూరు	5 00
శ్రీ వేణుగోపాల్ రైస్‌మిల్లు జి గోపాలరావు, కే నరసింహరావు, కొత్తిరెడ్డిపాలెం గుంటూరుజిల్లా	5 00
శ్రీమతి కే శ్యామలాంబ C/o కే పాండురంగారావు కడప	5-00
శ్రీ రఘుపాత్రుని విశ్వనాథం తెక్కలి	5-00
శ్రీమతి కొల్లిపర నాగవెంకట భ్రమరాంబ ఏలూరు	5-00
శ్రీ వి నరసింహులురాజు మద్రాసు	5-00
,, బీరూరు రాజయ్య శెట్టి అండ్ బ్రదర్స్ ఆదోని	5-00
,, పి గురప్ప జమ్మలమడుగు	5,00
డా॥ హెచ్చి ఎస్ సింహం రాయచోటి	5-00
,, డి శేషన్న శ్రీనివాస కాఫీవర్క్స్ కర్నూలు	5 00
,, కొల్లిపర సూర్యప్రకాశరావు ఘూలిపూడి	5 00
,, ఎ ఎం ఓబలపతిశ్రేష్టి మరియు కే కేశవయ్య మద్రాసు	5 00
,, కే ఎస్ శర్మ బోర్డు హైస్కూల్ హెడ్ మాస్టర్ చోడవరం	3 00
,, ఎస్ ఎల్లయ్యనాయుడు టీచర్ తిప్పసుపల్లె	2 00
,, బులుసు వెంకటసత్యనారాయణ అమలాపురం	2-00
,, నూలి రంగయ్య పెనుగొండ	1-10
,, మైదపాటి భాస్కరరెడ్డి పెనుగొండ	1-05
,, చక్కా సత్యనారాయణ మూర్తి పెనుగొండ	1-05
,, ఏ రాఘవయ్య తెనాలి, కడపజిల్లా	1-00
,, తేగల సత్యనారాయణ పెనుగొండ	1-00
,, లక్కినిశెట్టి శంకరరావు కైకలూరు	1-00
,, దొడ్డి పైడయ్య మద్రాసు	1-00
,, పి శాతారావు మద్రాసు	1-00
నేటి మొత్తం రు	2482-20
పాత మొత్తం	3726 00
వెరశి.	6208-20

★

విరాళాలను "ఆంధ్రపత్రిక," 6-7 తంబుచెట్టివీధి, జార్జిటవున్, మద్రాసు-1 కి పంపాలి



సోల్ ఏజంట్లు జాదా & కంపెనీ, 86, సైదాపేట నాయక వీధి, మద్రాసు-8

మైసూరు ఫారెస్టు డిపార్టుమెంటు

దక్షిణ కూర్గు డివిజన్, హున్సూరు కలప వేలము నోటీసు

ఈ క్రింద తెలిపిన రకములు, పరిమాణముల కలప యీ క్రింద తెలిపిన ప్రదేశములలో, తేదీలలో డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసు సౌత్ కూర్గ్ డివిజన్ వారిచే గాని, లేక వారిచే అధికారముపొందిన వారిచే గాని బహిరంగ వేలములో విక్రయింపబడునని అందరి యొక్క నిమిత్తము యీ ప్రకటనద్వారా తెలియపర్చడమైనది

డిపో వుండే స్థలము రేంజి	వేలం తేదీ, కాలము	అమ్మకమునకు లభించు పరిమాణములు
కూర్గ్ డింబరు డిపో, హున్సూరు.	1961 జూలై నెల 24 వ తేదీ సోమవారం 25వ తేదీ మంగళవారం, 26వ తేదీ బుధవారం ఉ॥10 గం॥	సుమారు 1,50,000 ఘ॥అ॥ టేకు, బిటి (ఫిక్స్ మెంటు పరిమాణం) హొన్నె, నుద్ది, తెడసాలై, మరియు అనేక రకములైన అడవి కలప మరియు సుమారు 10,000 వేరు వేరు విడుపులుగల టేకుగడలు సుమారు 5000 ఘ॥ అ॥ టేకు బిటి, నుద్ది, నంది బగైరా మిల్లుకోత పరిమాణముల కలప జాతులు.
బెలకుప్పి టింబరు డిపో (మైసూరు - మెర్కారా రోడ్ మీద 132వ మైలు రాయివద్ద)	1961 జూలై 27వ తేదీ గురువారం ఉ॥ 10 గం॥	సుమారు 11000 ఘ॥ అ॥ టేకు, హొన్నె, నుద్ది, బిటి, బగైరా మరియు అడవి కలప మరియు 2000 టేకు, హొన్నె నుద్ది బగైరాగడలు

వేలము వివరములకు డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసు సౌత్ కూర్గ్ డివిజన్, హున్సూరు, వారికి వ్రాసి తెలి కొనవచ్చును. ఫిక్స్ మెంటు రకము మొద్దులు 24-7-61 తేదీ సోమవారము విక్రయింపబడును

సౌత్ కూర్గు డివిజన్ హున్సూరు, 13-6-61 } వి పి నాగమల్లప్ప డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు.

నదీజలాల పంపిణీ

మహారాష్ట్రముఖ్యమంత్రి సూచన

మద్రాసు, జులై 17: నదీజలాల పంపిణీ, నదులు ప్రవహించే ప్రాంతాల జనాభా, సాగుఅయ్యే భూమి సాగు చేయబడు వీలున్న భూమి మొదలైన అంశాలను గమనించి జరగాలని" మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై. బి చవన్ చెప్పారు. నదీజలాలు సమంగా, సక్రమంగా పంపిణీ కావాలంటే కొన్ని సూత్రాలు వుండటం అవసరమనీ, అవి మిత్రో మహారాష్ట్ర ప్రభుత్వము చెప్పేవుందని అన్నారు

"1951 ఒప్పందము జరిగినప్పుడు మహారాష్ట్ర ప్రాంతానికి సంబంధించిన పథకాలు తయారు కాలేదని, ఈ వివాదము సర్వపక్షాలకు సంతృప్తికరముగా పరిష్కారము కాగలదని ఆశిస్తున్నామని" కూడా శ్రీ చవన్ చెప్పారు

పదేళ్లు పదవిలో వున్నవారు విరమించుకోవాలనేసూత్రము మంచిదేనని, కొత్తివారు కావనపథకాలకు రావటం అవసరమేనని, అయితే నిబంధనమంచి దేశాభిచ్ఛితముగా అమలుజరపటం వలన ఒక్కొక్కప్పుడు ఆశించిన ఫలితాలు రావని మహారాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పారు

కర్నూలు జరిగే ముఖ్యమంత్రుల సమావేశములో ఇందిరా గాంధీ నిర్దేశిత ఆధారముగా జాతీయ సమైక్యతా సాధన చర్యలనుగూర్చి చర్చ జరుగ గలదని శ్రీ చవన్ తెలియజేశారు

సలార్‌జంగ్ జాతీయ మ్యూజియం

20 వ తేదీన ప్రారంభోత్సవం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 16: జాతీయపండుగా సలార్ జంగ్ మ్యూజియం ప్రారంభోత్సవం జులై 20 వ తేదీ సాయంత్రం 5.30 లకు జరుగుతుంది కేంద్రరాష్ట్ర పరిశోధన విజ్ఞానిక వ్యవహారాల మంత్రి శ్రీ కేదీర్ ప్రారంభోపన్యాసము చేస్తారు సలార్ జంగ్ ప్రదర్శనశాలాబోర్డు అధ్యక్షులు, గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ అధ్యక్షత వహిస్తారు జులై 21 వ మండలి విధమ సమావేశము జరుగుతుంది 20 తేదీన ప్రదర్శనశాలను ప్రజలకు చూపివుంచుతారు

నేపాల్‌లో నాలుగు అంచెల పంచాయతీ రాజ్యానికి పథకం

మంత్రి ధాపా వివరణ: తమ దేశానికి పార్లమెంటరీ వ్యవస్థ పనికి రాదట

ఖాట్మండూ, జులై 16:

నేపాల్ కొత్తప్రభుత్వం త్వరలో అమలుపరచనున్న నాలుగు అంచెల పంచాయతీపాలనగురించి నేపాల్ మంత్రి శ్రీ బి పి ధాపా నేడు తెలియచేశారు రేడియోలో శ్రీ ధాపా ప్రసంగిస్తూ మొదటి అంచె గ్రామపంచాయతీ లేక సమితి అని దానిలో అందరూ ఎన్నుకోబడిన సభ్యులే వుంటారని, రెండవఅంచె జిల్లాపంచాయత్ అని, అనేక జిల్లాపంచాయతీలుకలిసి మాండలిక పంచాయత్‌లు అవుతవని ఆయన వెల్లడించారు.

వీటి ప్రధాన కర్తవ్యం [illegible] లో అంతర్జాతీయ సమస్యలను [illegible] కనం చేయ్యడమని తెలియపరిచారు.

అన్నింటికంటె పైది జాతీయపంచాయతీ లేక సమితిఅని దానికి నేపాల్ రాజే అధ్యక్షుడుగా వ్యవహరించగలరని వెల్లడించారు

నేపాల్ వంటి చిన్నదేశానికి పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపనికిరాదంటూ నేపాల్ పని ఇప్పుడు అత్యావశ్యకమైనదని శ్రీ ధాపా ఆర్థికాభ్యుదయ కృషిఅని వర్ణించారు.

బాగ్దాద్-బాస్రా రైలుమార్గం కువైట్ రేవుదాకా పొడిగింపు

కొత్తకాలువకూడా వేయనున్నదని కాశీం వెల్లడి

బాగ్దాద్ జులై 16: ప్రస్తుతం నిర్మాణంలోవున్న బాగ్దాద్ - బాస్రా రైలుమార్గాన్ని "కువైట్‌లోని మా రేవు వరకు' పొడిగించగలమనిఇరాక్ ప్రధాని మేజర్-జనరల్ అబ్దుల్ కరీం కాశీం నేడు ప్రకటించారు

యూఫ్రటీస్ నదీజలాన్ని కువైట్ కు గొని పోవడానికి హుసియా (స్వేచ్ఛ) కాల్వనిర్మాణాన్ని కూడా ఇరాక్ కొనసాగించగలదని ఆయన తెలియచేశారు

కువైట్ మాతృదేశంలో కలసిపోవాలనేది ప్రజల వరవరాలలోని బాంధవ అని ఆయన నొక్కి చెప్పారు

ఇరాక్ రిపబ్లిక్ వార్షికోత్సవం సప్తాహం మూడవ రోజు నేడుక పండర్భంగా బాగ్దాద్-కువైట్ రోడ్డుకు మేజర్ జనరల్ కాశీం ప్రారంభోత్సవం జరుపుతూ ఇరాక్‌లో పారిశ్రామ్య తత్వానికి అవకాశమని కల్పించిందన్నారు

ఇరాక్‌కు తన హక్కులు సాధించే శక్తి స్తోమత కలదంటూ తమ లక్ష్యం శాంతేనని, దురాక్రమణ పరులను తిరుగగొట్టి తమ హక్కులను నిలుపుకొనడమే ఇరాక్ సేనల లక్ష్యమని కాశీం నొక్కి చెప్పారు.

అరేసువారంట్లు ఉపసంహరణ

ఖట్మండూ, జులై 16: గత శిశిర సమావేశములో నేపాల్ రాజే సర్వపాలనాధికారం వహించి జాతినుంచి రాజకీయ పార్టీలను అరెస్టుకు జారీఅయిన వారంట్లలో అమలుకాకుండా వున్న జాతిని నేపాల్ ప్రభుత్వం నేడు ఉపసంహరించుకొన్నది

జర్మనీపై దురాక్రమణకు దిగితే గట్టిగుణపాఠం తప్పదు

పాశ్చాత్యులకు మాస్కో రేడియో హెచ్చరిక: చర్చలు ప్రారంభించదగునని సూచన

మాస్కో, జులై 17:

జర్మనీలో ఎట్టి దురాక్రమణపరులకైనా గట్టిపాఠం చెప్పగల శక్తి స్తోమతలు సోవియెట్ రష్యాకు కలవని మాస్కో రేడియో నిన్న ప్రకటించింది. అవసరమైతే బలప్రయోగానికైనా వెనుకాడక బెర్లిన్‌కు రవాదారిమార్గాన్ని తెరవకొన్ని పాశ్చాత్యరాజ్యాలు ప్రయత్నించడాన్ని మాస్కో రేడియో ఖండించింది

సోవియెట్ రష్యా విషయంలో తెగరింపుల పదజాలం ఉపయోగించతలదని హెచ్చరిస్తూ ప్రధాని క్రుశ్చేవ్ ఎనిమిదవ తేదీన పాశ్చాత్యరాజ్యాలకు చేసిన హెచ్చరిక జ్ఞాపకపరచింది

జర్మనీసమస్య సత్వరపరిష్కారాన్ని అర్థిస్తూ ప్రపంచశాంతిని, అంతర్జాతీయ రంగంలో ఉద్రిక్తత తగ్గింపును రష్యా లక్ష్యిస్తున్నదని పునరుద్ఘాటించింది

పాశ్చాత్య సామ్రాజ్యవాద వర్గాలే బెర్లిన్ సమస్యను క్లిష్టతరం చేసున్నవని వీరి తెగరింపులను కట్టిపెట్టించేందుకు, సోవియెట్ సైనిక పాటవం వృద్ధిపరచేందుకుగాను సైన్యాలను తగ్గించుకోరాదని, రక్షణ వ్యయాన్ని వృద్ధిపరచాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నది.

రష్యాను తెగరించగలమని అనుకొంటున్నవారికి ఈ చర్యలే గట్టిసమాధానమివ్వగలదని మాస్కో రేడియో పేర్కొన్నది

"జర్మనీసమస్యపై పాశ్చాత్యరాజ్యాలకు, రిపబ్లికన్ సంప్రదాయలను పాశ్చాత్యరాజ్యాల ప్రజలు చాలాసార్లు కోరుతున్నారు ఈ శాంతిప్రియుల కోర్కె సత్యమైనదా" అని కూడా మాస్కో రేడియో పేర్కొన్నది.

శ్రీశైలం ఆలయంలో పూజావిధానం.



స్నానం చేయాలంటే హమామ్‌తో చేయాలి

హమామ్

కుటుంబంలో అందరికీ ప్రీతికరమైన సబ్బు

మరియు చాలాకాలము వాడుటకు పనికి వస్తుంది!

టాటా-తత్పత్రి

THV 8 TEL

మమతనిండిన మాతృ ప్రపంచంలోకి అత్యంత శ్రేష్టమైన వాటికే అనుమతి ..

కుటుంబ శ్రేయస్సుకు తల్లి వాడేది డాల్డా



తల్లి తన కుటుంబానికి తన సర్వస్వాన్నీ యిస్తుంది తన జీవితంలో అమూల్యమైన కాలాన్ని తన శక్తిని తన ప్రేమ వాత్సల్యాలను తన కుటుంబానికి ఏది కావలసి వచ్చినా తానే స్వయంగా ఎంచుకోవాలి ఎంచేతనంటే తనవారికి అత్యుత్తమమైన వస్తువులనే సమకూర్చాలి వంట దేనితో వండాలి అన్నవుడు కూడా తిరిగి జాగ్రత్త పడుతుంది. ఆమె డాల్డానే ఎంచుకుంటుంది డాల్డాతో వండిన స్వీకైన కూరలు కుటుంబంలో అందరికీ అతి భోగ్యంగా వుంటాయి ఎంతో మంచి-వనస్పతి నూనెలతో తయారుచేసిన డాల్డా ఎంతో శుద్ధమైనది, ఎంతో శ్రేష్టమైనది ఎదిగేవారి శ్రేయస్సుకోసం డాల్డాలో విటమిన్లు కూడా చేర్చారు డాల్డా వంటకాలను ఎంతో రుచికరంగా వండుతుంది ఇంపెక్కి పాడికి దక్కని భోజనం చేయమనే వంటపట్టి నిస్తుంది.

డాల్డా వనస్పతి-రుచికరమైన వంటకాలకు పెట్టింది పేరు

DL-48.X52 TL

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

గంటల పంచాంగం

శ్రీ ప్లవనామ సం॥ ఆషాఢ శు॥ పంచమి 1961 సం॥ జూలై 18 మంగళవారం సుం॥ పంచమి ప. 12-59; ఉత్తరఫల్గుణి తె॥ 4-47; వర్జ్యం ఉ. 10-2ల 11-49 కు శు॥ షష్ఠి జూలై 19 బుధవారం. బు॥ షష్ఠి ప. 2-57; పూర్వ పూర్తి; వర్జ్యం ప. 1-56 ల 8-41 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరపర యప్రియము తన మనంబున కగు
పొరులకు పని సేయకునికి
పరాయణము పరమధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీప్లవనామ సం॥ ఆషాఢ శు॥ పంచమి
మంగళవారం

శ్రీశైలం ప్రాజెక్టు

ప్రణాళికా సంఘం సభ్యుడు శ్రీ త్రివేది శ్రీశైలం ప్రాజెక్టు విషయమై ప్రకటించిన అభిప్రాయాన్ని బట్టిచూస్తే, ఈ ప్రాజెక్టుకు ఆంధ్రులు నీళ్లు పదులుకోవలసిన పరిస్థితి నే కేంద్రం మెల్లగా సిద్ధం చేస్తున్నదేమో ననిపిస్తున్నది. శ్రీ త్రివేది ఆంధ్ర ప్రభుత్వానికి చెప్పినట్లు వచ్చినవార్త సారాంశం ఇది: ఇది వర్షాకాలం గనుక ప్రాజెక్టును ఈ సంవత్సరానికి ప్రారంభం చేయడం అసాధ్యం; అదీగాక, ప్రాజెక్టు నిర్మాణంలో వున్న సాంకేతికమైన చిక్కులేమిటో ఇంకా తేలలేదు, పోతే, ఈ ప్రాజెక్టును కట్టకోకపోతే విద్యుదుత్పత్తి దెబ్బ తింటుందనే పక్షంలో, నాగార్జున సాగర్ వద్ద రెండో దశలో నిర్మించవలసి వున్న జల విద్యుత్ ప్రాజెక్టును ఇప్పుడే మంజూరుచేస్తాము.

అంటే దీనిఅర్థం ఏమిటి? శ్రీశైలంమీద అనవసరంగా ఆశలుపెట్టుకోవద్దు, అందులో సాంకేతికమైన (నిజానికి రాజకీయమైన) ఇబ్బందులు చాలా వున్నాయి; కాబట్టి నాగార్జున సాగర్ వద్ద నిర్మించుకోబోతున్న విద్యుత్ ప్రాజెక్టుతో సంతృప్తి పడండి; అది చాలు అనేగదా?

ఇట్లా అయితే ఆంధ్రదేశం పారిశ్రామికంగాగాని, మరే విధంగాగానిపైకివచ్చేసరికిచాలా కాలంపడుతుంది. ఆంధ్రదేశానికి ఇప్పుడు నీటివసర్లకన్నా విద్యుచ్ఛక్తి అవసరం ఎక్కువగావుంది, దేశంలో ఇతర రాష్ట్రాలతో పోల్చిచూస్తే, మనం ఈ విషయంలో ఎక్కడో అతఃపాతాళంలోవున్నాము. అందువల్లనే మన రాష్ట్రంలో పరిశ్రమలు అభివృద్ధిచెందడానికి ఆటంకాలు కల్గుతున్నాయి. ఈ విషయాన్ని గ్రహించే ఆంధ్ర ప్రభుత్వం శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణాన్ని తలపెట్టింది.

అయితే, ఈ ప్రాజెక్టు విషయమై ఆదిలోనే గాడ్గిల్ సంఘం తగాదా లేవదీసింది. అప్పుడు ఆంధ్రులు తగినరీతిని ఆందోళన చేశారు. కేంద్రం ఆ ఆందోళనను గుర్తించి ఆంధ్రుల కోర్కెలో వున్న సబబును గ్రహించింది. ప్రాజెక్టును మంజూరు చేయకపోయినా, అది నిర్మాణానికి వీలయిన దేననిఅంగీకరించింది. ఆ తర్వాత మైసూరు, మహారాష్ట్రాలు తిరిగి తగాదా లేవదీశాయి. ఇప్పుడు కేంద్రం ఈ తగాదాలో అనుసరిస్తున్న వైఖరినిచూస్తే ఈశ్రీశైలంప్రాజెక్టుకు మైసూరు మహారాష్ట్రాల అభ్యంతరాలను తీర్చడానికి స్వస్తిచెప్పనున్నట్లు అర్థం చేసుకోవలసివస్తున్నది.

పోతే ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన ధనము, యంత్రసామగ్రులు అన్నీ కేంద్రం దయాదాక్షిణ్యాలను బట్టి లభ్యం కావలసివున్నది. ఈ పరిస్థితివల్ల, కేంద్రం ఆంధ్రపట్ల, ఆంధ్రదేశం ప్రాజెక్టులపట్ల విపరీతమైన వైఖరిని ప్రదర్శిస్తున్నందువల్ల ఆంధ్రప్రభుత్వం అతి ఇరకాటమైన పరిస్థితిలో అవస్థపడుతున్నది. నాగార్జున సాగర్ నిర్మాణమే తీసుకొనిచూద్దాము. ఈ నిర్మాణము అన్ని విధాలయిన ఇబ్బందులకు లోనవుతున్నది. దీని మొదటిదశే ఇంకో మూడు సంవత్సరాలదాకా పూర్తి అయ్యే అవకాశంలేదని బెంగుళూరులో మాట్లాడుతూ శ్రీ గుల్జారీలాల్ నందా అన్నారు. దానికితోడు రెండవదశలో నిర్మించవలసి ఉన్న విద్యుత్ కర్మాగారాన్ని కూడా మొదటిదశలోకి తెస్తే ఇక ఇక్కడ ప్రాజెక్టు నిర్మాణపుపనులు ఎంత అంద చందాలతో జరుగుతాయో వేరే చెప్పవలసిన అవసరంలేదు. పని అంతా తబ్బీలు అయిపోవడమే గాక, ఇక ప్రతి పనీ ఆలస్యం అవుతూవుంటుంది. యంత్రాలు దొరక్క పని మొండి అయిపోతూవుంటుందిఅంటే మైసూరు మహారాష్ట్రముల కోరికమేరకు ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని సాధ్యమైనంత ఆలస్యం చేయడం కోసము, శ్రీశైలం ప్రాజెక్టును సున్నాచుట్టడంకోసము ప్రణాళికా సంఘము, కేంద్రప్రభుత్వం ఈ ఆలోచనకు దిగుతున్నాయేమో ననిపిస్తుంది.

ఇందులో ఇంకో రహస్యం కూడా వుండవచ్చు. దానినే రాష్ట్ర పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు కేంద్రమంత్రి శ్రీ హఫీజు మహ్మద్ ఇబ్రహీంకు వ్రాసిన లేఖలో అభివ్యక్తంచేశారు. శ్రీశైలం ప్రాజెక్టును మంజూరు చేయడం ఆలస్యం అయినకొద్దీ ఆప్రాజెక్టు నిర్మాణానికివచ్చే మరికొన్ని ఆటంకాలు ఎటువంటివో వారు అందులో వివరించారు. శ్రీశైలం ప్రాజెక్టును ఆలస్యంచేసినకొద్దీ దాన్ని మంజూరుచేయడానికి అశ్యంతరాలు వరసగా సృష్టి అవుతూ వుంటాయి. ముఖ్యంగా సాంకేతికమైన ఇబ్బందులు సృష్టి అవుతూ వుంటాయి. నాగార్జున సాగర్ 'డాం' పైకివచ్చినకొద్దీ శ్రీశైలంవద్ద నీటిమట్టం పెరుగుతూ అక్కడ 'డాం' నిర్మాణానికి అవరోధం కల్గుతుంది. అప్పుడు ఈ ప్రాజెక్టు అసాధ్యం అని, అనవసరమని, నాగార్జున సాగర్ వద్ద కట్టకానే విద్యుదుత్పత్తి కేంద్రంతో సంతృప్తి పడవలసిందని ఆంధ్రను శాసించవచ్చు. ఇప్పుడు శ్రీశైలం ప్రాజెక్టును మంజూరుచేయడంలో కేంద్రం ఆలస్యంచేస్తున్నదంటే అర్థం ఇదేనన్న అనుమానం కల్గడం సహజమే.

ఈపరిస్థితిని ఆంధ్రులు ఆంధ్ర ప్రభుత్వముకూడా ఎదుర్కొనవలసివున్నది. ఒకసారి 'ఔను' అని, తరువాత దానిని 'కాదు' అనడానికి వీలుగా పరిస్థితులను సృష్టించడంకోసం కేంద్రం కల్పిస్తున్న పరిస్థితులు దేశం అభివృద్ధికిగాని లేక, రాష్ట్రాలమధ్య సన్నిహిత సంబంధాలు ఏర్పడడానికిగాని, ఆఖరికి జాతీయ సమైక్యతను సంరక్షించుకొనడానికిగాని ఎంతవరకు తోడ్పడగలవో కేంద్రమే ఆలోచించుకోవాలి. ఆంధ్రప్రదేశ్‌కు ఇంతవరకు అన్నివిషయాలలోను అన్యాయమే జరుగుతూ వస్తున్నది. మరి ఈ అన్యాయం పూర్వపు అన్ని అన్యాయాలను మించిపోతున్నట్లుగా కూడా కన్పిస్తున్నది. కాబట్టి కేంద్రం తాను ఆంధ్రదేశంపట్ల, ఆంధ్రదేశం తాలూకు అభివృద్ధి కార్యక్రమాలపట్ల అనుసరిస్తున్న వైఖరిని మార్చుకొని పక్షంలో, పరిస్థితులు ఎట్లా మారిపోతాయో ఎవరూ చెప్పలేరు. పరిస్థితి అందాకా పోకుండా చక్కబెట్టుకోవాలి అంటే శ్రీశైలం, పోచంపాడు వంటి ప్రాజెక్టులను, ఏ ఇతర రాష్ట్రానికి నష్టంకల్గించని ప్రాజెక్టులను వెంటనే మంజూరు చేయవలసి వుంటుంది. కేంద్రం అన్ని రాష్ట్రాలను సమదృష్టితో చూస్తున్నదో లేదో జనం నిర్ణయించుకోడానికి శ్రీశైలం ప్రాజెక్టును మంజూరు చేయడమే ఒక పరీక్షలాంటిది.

ప్రజానాయకత్వానికి ప్రతిబింబం కామరాజ్

59 వ జన్మదినోత్సవసభలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి చవన్ ప్రశంస

మద్రాస్, జులై 17 "శ్రీ కామరాజు నాయకత్వము ప్రజానాయకత్వం. స్వాతంత్ర్యము వచ్చిన సంఘటనలలో ఇదియొక విశేష సంఘటన" అని శ్రీ కామరాజు జన్మదినోత్సవము సందర్భమున మద్రాసుజిల్లా కాంగ్రెసు సంఘం యాజమాన్యమున త్యాగరాయ నగర్, త్యాగి అన్నాపిళ్లై మైదానములో జరిగినసభలో ప్రసంగిస్తూ మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవన్ చెప్పారు.

శ్రీ కామరాజు 59 వ జన్మదినోత్సవము సందర్భమున ఇవాళ రెండుమైళ్ల పొడవుగల బ్రహ్మాండమైన ఊరేగింపు జరిగింది

శ్రీ చవన్ ఇంకా ఇలా చెప్పారు "పూనా వరదలవల్ల నిన్న సాయంత్రమువరకు రాగలనో రాలేనో అనుకున్నాను. రాకపోతే జాతీయ విధిని విస్మరించిన వాడినౌతానేమోనని వచ్చాను. అంతేగాక ఒక స్నేహితుడికి సభా కాంతులు తెలుపుటకేగాక, ప్రజానాయకునికి జోహార్లు అర్పించాలని కూడా వచ్చేశాను.

"కామరాజు ఒక రాష్ట్రమునకు ముఖ్యమంత్రేగాక ఒక మహా నాయకుడు. అనవసరముగా ఎవరినీ అభినందించే స్వభావము నాకు లేదు. మనము నూతన భారతమును, నూతన జాతిని సృష్టించుకుంటున్నాము. చరిత్రాత్మకముగా భారతదేశము ఒక జాతికాదు. అయితే 150 సంవత్సరాలుగా ఒకేరకమైన చిక్కులు, ఒకేరకమైన ఆశలతో గడుపుతున్నాము. 80 ఏళ్ళు స్వాతంత్ర్యముకోసము పోరాడి 'భారత్'ను నిర్మించుకుంటున్నాము ఏర్పడిన జాతీయభావమును పటిష్టము చేసుకోవాలి అందుకు నాయకత్వము వుండాలి. అట్టినాయకత్వము గాక అది ప్రజల వాంఛలను నెరవేర్చగల నాయకత్వముగా వుండాలి అల్లాంటి నాయకత్వము శ్రీ కామరాజులో మూర్తీభవించింది"

"ప్రజల సంతృప్తియే ప్రజాప్రభుత్వానికు గీటురాయి మద్రాసులో పరిపాలన శ్రీ కామరాజు నాయకత్వమున ప్రజాస్వామ్య పద్ధతిలో జరుగుతున్నది మహారాష్ట్రమునకు తమిళనాడుకు చరిత్రాత్మకమైన అనుబంధము చాలవున్నది శివాజీ కొడుకు శంభాజీరాం మొగలులతో పోరాడుతూ జింజీకోటలో వున్న కాలములో తమిళులు ఎంతో సహాయంచేశారు. ఇల్లాంటి అనుబంధాల ద్వారానే నవభారత్ ఏర్పడుతుంది ఈ దేశములో అనేకభాషలు, మతాలు, భావాలుగల జనముపున్నారు వీరందరినీ కూడగట్టుకొని 'జాతి'ని నిర్మించాలి ఇది పరియేన నాయకత్వము లేకపోతే సాధ్యమా?" జాతీయ సమైక్య నినాదంకాదు. అది ఒక సిద్ధాంతము వేదాంతం" అన్నారు.

ప్రారంభములో మద్రాసు జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె రామదాస్ స్వాగతము చెప్పారు. సభకు తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అలగేశన్ అధ్యక్షత వహించారు

"మెట్టూరుకు ఎగువన కావేరిమీద మరొక డామును నిర్మించాలని" ఆయన సూచించారు మద్రాసురాష్ట్రమర్వాతీ సమాఖ్య వరద బాధితుల సహాయనిధికి రు 5000 లు విరాళము ఇచ్చినట్లు శ్రీ అలగేశన్ ప్రకటించారు.

శ్రీ టి ఎస్. పట్టాభిరామన్ సంతాపాలు చదివి వినిపించారు. శ్రీయుతులు పైలెట్ అల్వా, డాక్టరు యు కృష్ణరావు, కేరళ, ముఖ్య ప్రదేశ్, పంజాబ్ గవర్నర్లు, కేంద్రమంత్రులు శ్రీ కె. సి. రెడ్డి డాక్టరు బి. గోపాలరెడ్డి శ్రీ బి ఎస్. మూర్తి, ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి సందేశాలు పంపారు.

పూనాలో తీవ్రంగా వరదలు వచ్చినావీలు చేసుకొని వచ్చినందుకుగాను శ్రీ చవన్‌కు మంత్రి భక్తవత్సలంకృతజ్ఞతలు తెలిపారు. శ్రీ యస్. దామోదరం సందనము లర్పించారు.

'గోవా విమోచన ప్రదర్శన'

అక్టోబరు 1 న జరపడానికి మహారాష్ట్రసమితి నిర్ణయం

నాగపూరు, జులై 16 గోవా విమోచనానికి ప్రజాభిప్రాయాన్ని సమీకరించుటకు వచ్చే అక్టోబరు 1 వ తేదీన రాష్ట్రమంతటా ప్రదర్శనలు నిర్వహించాలని సంయుక్త మహారాష్ట్ర సమితి నిన్న యిక్కడ నిశ్చయించింది

నిన్న యిక్కడ సమావేశమయిన సమితి హర్షజోరు ఒక తీర్మానంచేస్తూ, గోవాలోకి మెంటరీపళ్ళాడానికి 'ప్రజా' వాలంటీర్లకు కేంద్రప్రభుత్వం అనుమతివ్వాలని ప్రజలకృషివిజయవంతం అవడానికి వారికి సకల సౌకర్యాలు సమకూర్చాలని కోరింది. మరాఠీభాష మాట్లాడే ప్రాంతాలయిన బెల్గాం, కార్వార్ లను మహారాష్ట్రం అప్పగించకుండా చేస్తున్న జాగుపట్ల నిరసనగా నవంబరున బొంబాయి నగరంలో ప్రదర్శన జరుపుటకు తీర్మానించారు,

సమితి చైర్మన్ శ్రీ ఎస్. ఎ. డాంగే విలేఖరులతో మాట్లాడుతూ, ప్రదర్శనల వివరములింకా తేలలేదని చెప్పారు ఈ చర్యవల్ల జాతీయ సమైక్యతా సంఘం కార్యానికి హాని కలుగదా అని ప్రశ్నించగా రాష్ట్రాలను అసైక్యపరచి, జాతీయ సమైక్యతను సాధించలేమని శ్రీ డాంగే జవాబిచ్చారు.

బ్యాంకురికార్డులు పరద పాలు

పూనా, జులై 16 భుజక్ వద్దా, పౌనైట్ డాములకు బుధవారంనాడు గండి పడటంతో పూనా నగరమంతా జలమయమైపోయింది. ఈవరద ముంపులో నగరంలోని రికార్డులు అన్నీ నీటిలో మునిగిపోయాయి. గుర్తుపట్టటానికి వీలులేకుండా తియారైనబ్యాంకు ప్యాసు పుస్తకాలు, కరెన్సీనోట్ల లెడ్జర్లను ఏవిధంగా సముద్ధరించాలో ఎవరికీ అంతు పట్టటంలేదు. తమ ప్యాసు పుస్తకాలను బ్యాంకులలో ఉంచిన కాతాదారులు తమ మొత్తాలను కోల్పోతప్పని పరిస్థితి ఏర్పడిందనవచ్చు.

ఇండియాలో అమెరికా రాయబారిగా నియుక్తులైన ప్రొఫెసర్ జాన్ కెనెత్ గాల్‌బ్రేతు ఇటీవల వ్రాసిన ఒక వ్యాసంలో అర్థికాభివృద్ధి సమస్యలను గురించి చర్చిస్తూ, ఈ విషయంలో వాస్తవిక వైఖరిగల దేశాలుగా ఇండియా అమెరికాలను ఉదాహరించారు

హార్వర్డు యూనివర్శిటీలో 1949 నుంచి అర్థిక శాస్త్రాచార్యుడుగా ఉంటున్న ప్రొఫెసర్ గాల్‌బ్రేతు వ్రాసిన ఈ వ్యాసం "ఫారిన్ ఎఫెయిర్సు" అనే త్రైమాసిక పత్రిక ఏప్రిల్ సంచికలో వెలువడింది ఫారిన్ రిలేషన్సు కౌన్సిల్ అనే అనధికార సంఘం ఈ పత్రికను ప్రచురిస్తున్నది

* * *

విదేశీ సహాయం: అమెరికా రాయబారి గాల్‌బ్రేత్ బావాలు

"విదేశీ సహాయం గురించి వాస్తవిక దృక్పథం" అనే శీర్షికను వ్రాసిన ఈ వ్యాసంలో శ్రీ గాల్‌బ్రేత్ అమెరికా సహాయం పొందుతున్న అనేక ఇతర దేశాలలో అభివృద్ధి ఎట్లా మందగతిని సాగుతున్నదీ ఇండియా, పాకిస్తాన్ల కృషితో పోల్చి చూపారు ఇండియా, పాకిస్తాన్ మరికొన్ని దేశాలలో విదేశీ సహాయం గాకుండానే తగినంత అభివృద్ధి కృషి జరుగుతున్నదని ఆయన వ్రాశారు

ఇప్పుడు అమెరికా అందజేస్తున్న "మూలధనం, సాంకేతికులు, నిపుణులు, ఇంకా కొన్ని చోట్ల ఆహార ధాన్యాలు" వంటి సహాయం వర్ధమాన దేశాల అభివృద్ధి కృషికి ముఖ్యావసరాలైన వాటిలో ఒక అంశం మాత్రమే ఏ అంశంలోపించినా అభివృద్ధి సాధ్యంకాదు" అని ప్రొఫెసర్ గాల్‌బ్రేత్ అందులో వివరించారు

"అభివృద్ధి సాధించటానికి ఇంత ముఖ్యమైనవి కనీసం ఇంకా నాల్గు అంశాలు ఉన్నవి

1 ప్రజలలో అక్షరాస్యత వ్యాప్తి ప్రభుత్వ నిర్వహణకూ, అర్థికాభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు కావలసిన విద్యావంతులు, నిపుణులు

2 సాంఘిక న్యాయ విస్తరణ

3 నమ్మకమైన ప్రభుత్వ యంత్రాంగం, పబ్లిక్ ఎడ్మినిస్ట్రేషన్ నిర్వహణ యంత్రాంగం,

4 అభివృద్ధి అంటే ఏమిటో, ఏమి చేయాలో స్పష్టమైన అభిప్రాయాలు కలిగి ఉండటం" అని ఆయన చెప్పారు

"జాతీయాభివృద్ధి ముందుకు సాగాలంటే ఇవన్నీ అవసరమని చెబుతూ శ్రీ గాల్‌బ్రేత్ ఇట్లా వ్రాశారు

"ఇండియా, పాకిస్తాన్—బహుశా ఘానా, నైజీరియా కూడా—లలో విదేశీ సహాయం అట్లా ఉంచి ఈ మిగతా అంశాలు చాలవరకుగా గాని, కొంతవరకుగాని ఉన్నవి ఇండియాలో అక్షరాస్యులు చాలమంది ఉన్నారు గొప్ప విద్యావంతులైనవారున్నారు చాలవరకు సాంఘిక న్యాయం అమలులో ఉన్నది గట్టి పరిపాలనా యంత్రాంగం ఉన్నది. తమ లక్ష్యం ఏమిటో వారికి స్పష్టంగా తెలుసును

"వలితంగా ఇండియా పారిశ్రామిక రంగంలో మంచి అభివృద్ధిని సాధిస్తున్నది సంప్రదాయాలవల్ల, జనాభా పెరుగుదలవల్ల క్లిష్ట సమస్యలు ఉంటున్నప్పటికీ ఈ అభివృద్ధి జరుగుతున్నవి ఆ దేశంలో వ్యవసాయాభివృద్ధి చాల మందకొడిగా ఉన్నదంటే పై అంశం మరింత బాగా రుజువు అవుతున్నది గ్రామ ప్రాంతాలలో చదువులు తక్కువ సాంఘిక అసమానత హెచ్చు ఏది ఏమయినప్పటికీ, తాము బోటాబోటి జీవితం గడుపుతుంటామని చాలమందికి తెలుసు ఒకప్పటి గ్రామ పంచాయతీ పాలన శిథిలమైపోయింది ఇటీవలనే తిరిగి దీని పునరుద్ధరణకు ప్రయత్నాలు జరుగుతున్నవి కనుక, వెనుక చిక్కిన దేశాలన్నిటిలో భారత దేశమే విదేశీ సహాయాన్ని ఉత్తమంగా వినియోగించుకొంటున్నప్పటికీ అభివృద్ధికి అవసరమైన ఇతర అంశాలలోపించిన చోట అది కూడా విఫలమవుతున్నది"

ఈ మౌలిక అంశాలలోపించిన దేశాల విషయంలో "విదేశీ సహాయాన్ని వ్యవస్థీకరించే కొత్త పద్ధతులను" రూపొందించటం అవసరమని శ్రీ గాల్‌బ్రేతు అమెరికాకు సలహా యిచ్చారు. అందులో రెండు "వాస్తవిక" పద్ధతులు ఉండాలన్నారు

"దీనివల్ల ఆ కొత్త దేశానికి ఆచరణ సాధ్యమైన స్థిరమైన లక్ష్యాలు ఏర్పడతవి లక్ష్యసిద్ధివైపు ఎంత పురోగమించిందో తెలుసుకునే వీలు కలుగుతుంది భాని అభివృద్ధికి అవరోధాలన్నిటినీ ఈ ఏర్పాటు తొలిగిస్తుంది"

అయితే ఇటువంటి "వాస్తవిక అభివృద్ధి పథకా" రచనలో ఇండియా, పాకిస్తాను లకు మాత్రం అమెరికా సహాయం అక్కర్లేదని ఈ అమెరికన్ అర్థికవేత్త చెప్పారు "ఈ దేశాలు తమ విదేశ సహాయాన్ని ఉత్తమంగా వినియోగించుకోలేకపోతున్నప్పటికీ ఇతర దేశాలవలెగాక ఈ రెండు దేశాలకు అభివృద్ధిని గురించి స్పష్టమైన వాస్తవికమైన అభిప్రాయాలు ఉన్నవి "

ప్రొఫెసర్ గాల్‌బ్రేత్ పదేళ్ళనాడే హార్వర్డు యూనివర్శిటీలో అర్థికాభివృద్ధిని గురించి పాఠాలు బోధించే సెమినార్లు ప్రారంభించారు ఆసియా, ఆఫ్రికా వగైరా అనేక వర్ధమాన దేశాల విద్యార్థులు అమెరికన్ విద్యార్థులు పలువురు సెమినార్లకు వెళ్ళారు ఆయన పలుమార్లు విదేశీ పర్యటనలుచేసి ఆ యా దేశాల అర్థికాభివృద్ధి సమస్యలు పరిశీలించారు 1956, 1959 లో దక్షిణాసియా దేశాల పర్యటన ఇందుకే ఉపయోగపడింది

అమెరికా రాయబారి శ్రీ కెనెత్ గాల్‌బ్రేత్ జూలై 18 న మద్రాసుకు వచ్చి 3 రోజులు వుంటారు

గాల్‌బ్రేత్ వ్రాసిన ప్రామాణిక అర్థిక గ్రంథాలు

ప్రొఫెసర్ జాన్‌కెనెత్ గాల్‌బ్రేత్ ప్రపంచ ప్రఖ్యాతి గడించిన అమెరికన్ అర్థిక శాస్త్రవేత్తలలో ఒకరు. అర్థశాస్త్రంలో అనేక ప్రామాణిక గ్రంథాలు రచించారు అనేక మంది అనేక సందర్భాలలో ఆయన రచనలను ఉదహరించటం కద్దు

శ్రీ గాల్‌బ్రేతు 1943 నుంచి 1948 వరకు "ఫార్చ్యూన్" పత్రిక సంపాదకుల బోర్డులో సభ్యులుగా ఉన్నారు ఒక వ్యాఖ్యాత అన్నట్లు ఆయన శైలి "ఉపేక్షించరానంత స్పష్టమైనదే" గాల్‌బ్రేత్ గ్రంథాలు అమెరికన్ అర్థిక వ్యవస్థను అమెరికన్ ప్రజలకు కరతలామలకం చేస్తున్నవి శైలిలో తేటదనం, రచనా పాటవం ఆయన ప్రతి గ్రంథంలో సాక్షాత్కరిస్తుంటుంది అంతేకాదు ఆ రచనలు ప్రతిభా పూర్వకమైనవి చదువరులలో ఆలోచనలు రేకెత్తించేవి

"అమెరికన్ క్యాపిటలిజం" ఆయన రచించిన తొలి గ్రంథం 1951 లో ప్రచురణ అయింది టన్ మిఫ్లిన్ సంస్థ ప్రచురించిన ఈ గ్రంథం 25,000 ప్రతులు అమ్మకం జరిగింది. 1956 లో శ్రీ గాల్‌బ్రేత్ ఈ గ్రంథాన్ని సవరించి మళ్ళీ ప్రచురించారు ఉత్తమ ఆధునిక అర్థిక శాస్త్ర గ్రంథాలలో ఒకటిగా ఇప్పటికీ పేరులో ఉన్నది ఇది "విరుగుడు శక్తి" (కౌంటర్ వెయిటింగ్ పవర్) సిద్ధాంతం ఆధారంగా వ్రాసిన పుస్తకం

ఒకటి రెండు సంస్థల చేతుల్లో అధికారం గుత్త పడినప్పుడు దానికి విరుగుడు శక్తిగా ఇతర సంస్థలు, బృందాలు ఏర్పడుతుంటవని ఈ గ్రంథంలో సిద్ధాంతీకరించారు అందువల్ల పెద్ద సంస్థలు పెద్దవై నందువల్ల ప్రమాదం ఏమీ లేదంటారాయన శక్తికీ, విరుగుడు శక్తికీ మధ్య సమతూకం అనేదే అమెరికన్ అర్థిక వ్యవస్థను నిలకడైనదిగా ప్రగతిశీలమైనదిగా చేస్తున్నది

శ్రీ గాల్‌బ్రేత్ వ్రాసిన మంచి గ్రంథం "ది గ్రేట్ క్రాష్ 1929" ని ఖండా అదే సంస్థ (మిఫ్లిన్) 1955 లో ప్రచురించింది ఈ గ్రంథాన్ని అనేక మంది సమర్థకంగా అంగీకరించారు. 1929 నాటి అర్థిక మాంద్యం ఏర్పడటానికి పూర్వం 12 వెలలో జరిగిన అర్థిక సంఘటనలను ఈ గ్రంథంలో ప్రొఫెసర్ గాల్‌బ్రేతు తీవ్ర విమర్శనాపూర్వకమైన వ్యంగ్యంలో వర్ణించారు

"ది ఎఫ్లుయెంట్ సొసైటీ" 1958 లో లో ప్రచురణ అయింది దీనిని కూడా హాఘ్టన్ మిఫ్లిన్ సంస్థే ప్రచురించింది ఈ గ్రంథం వెలువడటంతో గాల్‌బ్రేత్ పేరు దేశంలో ప్రతివారి పెదవులమీద మెదలటం ప్రారంభమైంది ఈ గ్రంథం ప్రఖ్యాతి అమెరికా పరిహద్దులకే పరిమితం కాలేదు ఇది ప్రపంచ దృష్టిని ఆకర్షించింది ఇందులో గాల్‌బ్రేత్ పాత అర్థిక సిద్ధాంతాలను త్రోసి రాజన్నారు అమెరికన్ అర్థిక వ్యవస్థలో "ఉత్పత్తి అత్యవసరంగా జరగాలి" అనే నినాదానికి అర్థం చచ్చిపోయిందనీ, అమెరికన్ అర్థిక వ్యవస్థ ఆ స్థితిని దాటిందనీ సిద్ధాంతీకరించారు.

అమెరికాలో ఉత్పత్తి పెరిగిన కొందీ దానిలో హెచ్చు భాగం కృత్రిమ కోరికల నిమిత్తం వినియోగించబడుతున్నదన్నారు ఈ కోరికల్లో చాల భాగం కలగటానికి కారణం వ్యాపార ప్రకటనలు (ఎడ్వర్టయిజమెంట్సు) అన్నారాయన అందరికీ పనులు ఉండేట్లు చూడటానికిగాను, నిజమైన అవసరాలను ప్రజాహిత (పబ్లిక్) రంగాలలో వ్యయాలను హెచ్చించాలని ఆయన సలహా ఇచ్చారు ముందు ముందు ప్రజలను సౌఖ్యప్రదమైన ఆరోగ్యప్రదమైన, విజ్ఞానప్రదమైన వారుగా చేయుట లో తోడ్పడే రంగాలలో ఈ వ్యవసాయం పెరగాలని కూడా ఆయన చెప్పారు

"జర్నీ టు పోలెండ్ అండ్ యుగోస్లావియా" అనే పుస్తకాన్ని 1958 లో హార్వర్డ్ యూనివర్శిటీ ప్రెస్ ప్రచురించింది 1958 వసంత ఋతువులో తూర్పు ఐరోపా దేశాలలో పర్యటించినప్పటి అనుభవాలే ఈ పుస్తకం

"ది లిబరల్ అవర్" ఆయన రచించిన తాజా గ్రంథం 1960 లో హాఘ్టన్‌మిఫ్లిన్ సంస్థ ప్రచురించింది తాము వివిధ పత్రికలలో ఆ యా విషయాలపై వ్రాసిన వ్యాసాలు చేసిన ఉపన్యాసాలు చేర్చికూర్చిన గ్రంథం ఇది. సోవియెట్ యూనియన్‌తో శాంతియుత పోటీ, హైస్కూళ్లు, విశ్వ విద్యాలయాలు పార్లమెంట్‌లో తన దున్నని పాలంలో వ్యవసాయం చేయబోయినప్పటి కష్టాలను గురించిన వ్యంగ్య రచన వగైరా ఇందులో ఉన్నవి

ఈ పుస్తకంలో కూడా అమెరికాలో పబ్లిక్ రంగంలో వ్యయం పెరగవలసిన అవసరాన్ని నొక్కిచెబుతున్నారు. ఇందుకు కావలసిన నిధులను సేకరించటానికి ఆయన కొన్ని వస్తుల కార్యక్రమం సూచిస్తున్నారు. అనవసర వ్యయాలు తగ్గిపోయి విద్య, శిక్షణ రంగాలలో వ్యయం పెరగటాన్ని ప్రోత్సహించే విధంగా పన్నులు విధించాలని ఇందులో సూచించారు

శ్రీ గాల్‌బ్రేతు 1956, 1959 లలో ఇండియావచ్చి పరిశీలనలు జరిపి వెళ్ళిన మీదట తాను గమనించిన అంశాలను ఒక నివేదికగా తయారు చేశారు. అర్థికాభివృద్ధి, పారిశ్రామిక యాజమాన్యం సమస్యలమీద అభిప్రాయాలిచ్చారు గత సంవత్సరం ఇండియాలో మూడవ ప్రణాళికను రూపొందిస్తున్న తరుణంలో చర్చలకు ఈ నివేదిక ప్రాతిపదిక అయింది

ఇండియాను గురించి ఆయన రచనలలో "ఇండియాలో విరుద్ధ అర్థిక సిద్ధాంతాలు" అన్నది ఫారిన్ ఫెయిర్స్ అనే అమెరికన్ త్రైమాసిక పత్రిక 1958 జూలై సంచికలో వెలువడింది

"ఇండియా బిట్వీన్ టు వరల్డ్స్" (రెండు ప్రపంచాల మధ్య ఇండియా) అనే మరొక వ్యాసం రిపోర్టర్ అనే ప్రసిద్ధ అమెరికన్ వార పత్రిక 1957 మే 16 వ తేదీ సంచికలో వెలువడింది

"అభివృద్ధి చెందిన దేశాల అనుభవాల నుంచి ఆసియా దేశాలు నేర్చుకోవలసింది లేదనను అయితే ఈ అనుభవాలు సమగ్ర రూపంలో ఎక్కడా ఎరుకపరచబడలేదు. ఇటు పాశ్చాత్య క్యాపిటలిజమ్ విషయంలోనూ అటు సోవియెట్ కమ్యూనిజం విషయంలోనూ ఇంతే ఈ పోరు ముందు ఎవరు నేర్చుకుంటారో వారు ఉత్తమ పీఠాలను అవుతారు" అని ప్రొఫెసర్ గాల్‌బ్రేతు తన వ్యాసం ముగించారు.

పదేళ్ళ పదవీ కాలసూత్రంపై గుజరాత్ కాంగ్రెస్‌లో చర్చ

పరిష్కార ప్రయత్నాలు రెండవసారి కూడా విఫలం

అహమ్మదాబాద్, జులై 16 రానున్న సాధారణ ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులను నిర్ణయించే సందర్భంలో పది సంవత్సరాలపాటు పదవులలో ఉన్నవారిని నిరయించరాదనే సూత్రాన్ని అనువర్తింపచేసే సందర్భంగా గుజరాత్ కాంగ్రెసు నాయకులు తమ రెండవ ప్రయత్నంలోకూడ విఫలులైనారు.

ఈ సందర్భంగా గత ఆదివారంనాడు వారు న్యూఢిల్లీలో కేంద్ర అర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ సమక్షంలో చురుకైన చర్చలు జరిపారుగాని ఫలితాన్ని సాధించలేకపోయారు

నేడు సాలుగు గంటలకాలం జరిగిన ప్రదేశ్ కాంగ్రెసు సమావేశానంతరం వెలువడిన ప్రకటనలో ఈ విషయమై ఇంతవరకూ అంగీకారం కుదరలేదనీ అయితే గుజరాత్ శ్రేయస్సు కాంగ్రెసు శ్రేయస్సుల కనుగుణమైన పరిష్కారాన్ని సాధించేందుకు ప్రయత్నాలు కొనసాగగలవనీ వివరించబడింది

అఖిల భారత కాంగ్రెసు సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీ యు. ఎన్ ఢేబర్ సమావేశానంతరం పత్రికలవారితో మాట్లాడుతూ అభ్యర్థులను తొలగించే విధంగా నిర్ణయమూటలైన చర్య జరిగిందని వెల్లడించారు

అన్ని అన్యాయాలను మించిపోతున్నట్లుగా కూడా కన్పిస్తున్నది. కాబట్టి కేంద్రం తాను ఆంధ్రదేశంపట్ల, ఆంధ్రదేశం తాలూకు అభివృద్ధి కార్యక్రమాలపట్ల అనుసరిస్తున్న వైఖరిని మార్చుకొని పక్షంలో, పరిస్థితులు

పాకిస్తాన్ కొత్త ఎత్తుగడలమూలంగా

ఉత్తర దిశనుంచి కాశ్మీర్‌కు ప్రమాదం

రక్షణఏర్పాట్లు విషయం బక్షీతో ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ చర్చలు

శ్రీనగర్, జూలై 16:

ప్రధాని నెహ్రూ నేడిక్కడికి వచ్చినవెంటనే కాశ్మీర్ ప్రధాని బక్షీగులాం మహమ్మద్‌తో జరిపిన సుదీర్ఘ చర్చలలో కాశ్మీర్ ఉత్తరసరిహద్దుకు ప్రమాదం, కాశ్మీర్‌లోని శాంతిభద్రతలను కల్లోలంచేయటానికి పాకిస్తాన్ చేస్తున్న క్రొత్తప్రయత్నాలు రాష్ట్రీ అభివృద్ధి పథకాలకు మున్నగు విషయాలనుగురించి చర్చించినట్లు తెలుస్తున్నది.

కాశ్మీర్‌లో జరుగుతున్న పాదారగ ఎన్నికలజరుగుతీరును గూడ కాయక్ జరిపియాలా చర్చించారని తెలియవస్తున్నది. ఈ చర్చలకు కేంద్ర జేత్ యస్ నందా, కేంద్ర న్యాయశాఖా మంత్రి శ్రీ అశోక్ కుమార్ సేన్ హాజరైనారు.

కాశ్మీర్ అభివృద్ధికొరకు కాశ్మీర్‌లో ఆర్థికాభివృద్ధి పథకాలను గురించి శ్రీ బక్షీ సహచరులతో కలసి ప్రధాని నెహ్రూ చర్చించారని తెలుస్తున్నది.

నేటి సాయంత్రం ప్రధాని నెహ్రూ శ్రీ బక్షీ సమీపాపనగల పడిన స్థలాలో కాశ్మీర్ తిరోగమనానికి వచ్చారు.

గతంలోవలె తూటాలు కేవలం అల్లుల్లా అమరయాయంగ జనజీవ్యవహారాల సంఘటనాయక్ లెక్కరూ ప్రధాని నెహ్రూగారు కలుసుకోలేదు కనీసం ఒక విజ్ఞప్తినైనా సమర్పించలేదు

కాశ్మీరుకు అనుకూలంగా ఉంటే ప్రధాని నెహ్రూ రేపు శ్రీనగర్ వెళ్లి ప్రజలతో మాట్లాడి, పాకిస్తాన్ మాజీ కాశ్మీర్ మంత్రి, లడఖ్ ప్రధాన లూమా అయిన మహమ్మద్ కలులా కూడ వస్తారు

ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ రేపు ఢిల్లీ నుండి కాశ్మీర్ వెళ్లి, అక్కడి నుండి ప్రధాన మంత్రి బక్షీ సహచరులతో కలసి పాకిస్తాన్ సరిహద్దుకు వెళ్లి పరిశీలించి వస్తారు.

ఇక్కడి ప్రజలు ప్రధానికి జయజయ ధ్వానాలు చేశారు

ప్రభుత్వ అతిథి భవనం చేరినతరువాత ప్రధానమంత్రి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, తాము విశ్రాంతి తీసుకోవటానికి వచ్చామనీ, అంగుబల్ల చెప్పినట్లనిందని ఎమీ లేదనీ ప్రధాన మంత్రి పత్రికా వారితో అన్నారు

ప్రధానమంత్రి ఇక్కడి మూడురోజుల పర్యటనలో ప్రజలతో మాట్లాడుతారని ఆశిస్తున్నారు. ఈ కాలంలో అయన శ్రీనగర్ క్రీడా మైదానంలో ప్రజలతో మాట్లాడుతారని తెలుస్తున్నది

అడ్వాన్సు పొందండి
రు 300, 600 లేక 1200 లను దినమునకు 50 పైసలు, రు 1 లేక రు రెండు వంతున రెండుయేండ్లు వెళ్లించే పద్ధతిని పొందండి
Sujata Private Ltd,
Qutab Road Delhi

మీరు చదవాలి
జీవితరహస్యాలు మీ దాంపత్యసుఖానికి అనేక కామ సూత్రాలు — రూ 3 50
యువతి — స్త్రీలను గురించి అనేక తుతూహల విషయాలు — రూ 3 50
సంతానము - గర్భనిరోధానికి 60 నవీన సులభ మార్గాలు — రూ 3 50
పోస్టుఖర్చులుచిత్రం. క్రింది ఎడ్రస్సుకు వ్రాస్తే వి పి పోస్టుద్వారా మీయింటికి ఎంపబడును
దేశసేవ ప్రచురణలు, ఏలూరు, (ఆంధ్ర)

కృష్ణ ఉపనదుల పొంగు: వైసూరు ప్రజల ఆందోళన

కావేరి వరదల తగ్గుముఖం: మద్రాసురాష్ట్రంలో పరిస్థితి మెరుగు

మద్రాసు, జూలై 14 సుందరమైన గ్రామాల్లో వరదలు తొలుచుకుంటూ వచ్చి పడి ప్రక్కన వార్తలు చేగ తూండగా మైసూరు రాష్ట్రంయొక్క వాయవ్య ప్రాంతాలలో కృష్ణానదియొక్క ఉపనదులు పొంగుతున్నాయని తేలియ వస్తోంది

కావేరి వరద, భీరు అనే యీ ఉపనదులు భారీవర్షాలవల్ల ఆ ప్రాంతాలలో పొంగుతున్నాయని ముఖ్యంగా భీమునది నీటిమట్టం వేగంగా పెరుగుతోందని ఆ ప్రాంతపు ప్రజలు భయభ్రాంతులవుతున్నారని మైసూరు ప్రభుత్వ ప్రతినిధి మరొకరు తెలియజేశారు

ఇక మద్రాసులో పరిస్థితి మెరుగయినట్లు వార్తలు వస్తున్నాయి కావేరి, కొలరూన్ నీటిమట్టాలు అంతకంతకూ తగ్గిపోతున్నాయి వరదలవల్ల పడిన గండ్లు వేగంగా పూడ్చివేస్తున్నారు

మాస్కో, జులై 15 ప్రపంచ ప్రథమ రోదసీ విజేత మేజర్ యూరి గగారిన్ బ్రిటన్‌లో ఐదు రోజులపాటు పర్యటించి నేటి రాత్రి మాస్కోకు తిరిగి వచ్చారు

ఘట్‌సేఖర్‌లో ఈ మధ్య ముఖ్యమంత్రి పారిశ్రామిక గృహవసతి అదనిపేశమునకు ప్రారంభోత్సవం చేశారు

ఇంక్ అనకండి..
క్వింక్‌ను అని అడగండి!
క్వింక్ ఒక్కటే పాల్వు X గలిగియున్న నీరాపమెన్ నైజ్ శుభ్రపరచి కాపాడును
చెలోపార్క్ కంపెనీ లిమిటెడ్
Quink

దగ్గు మరియు తుమ్ములు రోగములను వ్యాపింపచేస్తాయి
50 పిల్లలు పైగా పేరుగాంచిన గ్రిమాల్ట్స్ కాస్ సిరప్ ఆ వరము ప్రతి పుటుంబ మందు ఉంది. పొదువుకొన్నే 6 బొట్టు కీసాలో లభిస్తున్న గ్రిమాల్ట్స్ కాస్ సిరప్‌ను వేడి కాని సంకల్పరహిత పొరుగుపా దగ్గును పోగొట్టుకోండి పిల్లలు దీని రుచే ఆంపే ఎంతో, ఇష్టపడతారు.
గ్రిమాల్ట్స్ సిరప్
G 3 G 21



లైఫ్‌బాయ్ తో స్నానంచేసి ఉత్సాహంగా ఆనంద కోరికం కూడికొంటారు! ఎంతో ఉల్లాసకరమైన హాయి కొనవచ్చుంది! త్రిశోభా మురికి అంటుకుంటా మీకు తప్పుకోకో లేదు ... కైవాడ్ మొక్కలపెరుగుదలకు పరక మురికిలోచక్కు క్రిమంతు కడిగివేయును లైవ్‌బాయ్‌తో స్నానంవల్ల కుటుంబంలో అందరూ ఆరోగ్యంగా వుంటారు!
ఎక్కడ లైఫ్‌బాయ్ వున్నదో, అక్కడ ఆరోగ్యము వున్నది!
హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి
L.38.XII.Ta

భారత్‌లో కూర్చిన గడియారాలు

మాసాంతంలో విక్రయానికి విడుదల

కలకత్తా, జులై 15 భారతదేశంలో ప్రథమంగా విడిభాగాలు కూర్చబడిన 500 గడియారాలు ఈ నెలాఖరులో విక్రయానికి విడుదల ఔతాయని హిందుస్థాన్ యంత్రపరికరాల మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె ఎం మధుల్లా నేడు వెల్లడించారు

పెంపుడూరులో కూర్చబడిన గడియారాల ధర 90 రూపాయలు ఉండగలదని ఆయన అన్నారు

గడియారాల తయారీలో జపానులో శిక్షణపొందడానికి రెండుబృందం త్వరలోనే బయలుదేరగలదని ఆయన వెల్లడించారు

ఉస్మానియా విద్యార్థుల సమ్మె

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 16 బోధనాగ్రహముల హెచ్చింపుకు అసమ్మతిగా ఉస్మానియా విద్యాలయం కళాశాలలు, అనుబంధ కళాశాలలకు చెందిన విద్యార్థులు పదివేలమందికి పైగా నిన్న సమ్మె చేశారు విద్యార్థినులుగూడా సమ్మెలో చేరారు. విశ్వవిద్యాలయం ఆవరణలో ఊరేగింపు జరిపారు

ఇంజనీరింగ్ కళాశాలవద్ద ఊరేగింపు దార్లలో కొందరు రాళ్లు రువ్వి కిటికీల అద్దాలను బద్దలు కొట్టారు సైజాంకళాశాలవద్ద జరిగిన సభలో విద్యార్థి ఉన్నత సంఘ సభ్యులు కూడా ప్రసంగించారు

ఉన్నతాధికార సంఘం సభ్యులు నిన్న ఈ సందర్భమున ముఖ్యమంత్రిని కలుసుకున్నారు సాధ్యమైనంతవరకు సహాయం చేస్తామని విద్యార్థి ప్రతినిధులకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది

ఉన్నతాధికార సంఘం సభ్యులు విద్యామంత్రిని, ప్రణాళికల, ఆర్థికశాఖల మంత్రులను, ప్రజేక్ కాంగ్రెసు సంఘ కార్యదర్శి శ్రీ వి బి రాజును, శ్రీ కె విసర సింగరావును కలుసుకుని రుసుములను తగ్గించవలసి అవసరంగూర్చి వివరము చెప్పారు

ఖడక్ వస్లాడం

హైదరాబాద్, జులై 15: పాంచేస్, ఖడక్ వాస్లాడాయులు కూలిపోవటాన్ని గూర్చి దర్యాప్తు జరిపించాలని సోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గము నేడు మహారాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది

వరదవలన పూనా నగరమునకు ఎంతో వించిన నష్టానికి పూనావాసులకు కలిగిన కష్టానికి సానుభూతి తెలుపుతూ ఆఖరి రోజు సమావేశములో సోషలిస్టు పార్టీ ఒక తీర్మానము చేసింది

మెంజాంబిక్‌లో పోర్చుగీసు పాలనపై సాయుధ విప్లవం

జాతీయ నాయకుడు గ్వాంబీ ప్రకటన

దార్ ఎస్సలామ్, జులై 17 పోర్చుగల్లు ఆధీనంలోని మొజాంబిక్ కూడా మరొక 'అంగోలా' కాబోతున్నది అంటే అక్కడి జాతీయవాదులు కూడా స్వాతంత్ర్య సంపాదనకు సాయుధ విప్లవమార్గం అనుసరిస్తారన్న మాట

మొజాంబిక్ ప్రజాస్వామ్యసంఘటన అధ్యక్షుడు అడెలైన్ గ్వాంబీ ఈ సంగతిని నిన్న నిక్కచ్చి నల్లడిచేశారు తమకు 230 వేల బలగం వున్నట్లుకూడా శ్రీ గ్వాంబీ చెప్పారు

శ్రీ గ్వాంబీ ఇట్లా అన్నారు మా స్వాతంత్ర్య సంపాదన ఇతర మార్గాల వల్ల సాధ్యంకాదని తెలిసిపోయింది అంగుచేతి చేటినంచీ మా విధానం దౌర్బల్యం, విప్లవం అని నేను ప్రకటిస్తున్నా మా దేశాన్ని మరొక 'అంగోలా' చేయబోతున్నాము

మొజాంబిక్ లోని పోర్చుగీసు పరిపాలనపై విప్లవం ప్రారంభించటానికి మాకు కావలసిన ఆయుధాలనూ, ఆయుధపాముగినీ సరఫరాచేయటానికి ఆఫ్రికాలోని ఆఫ్రికాసంస్థ వాగ్దానంచేసింది మా పార్టీకి చెందిన 230 వేల మందికీ కావలసిన ఆయుధాలను తీసుకునేందుకు ప్రముఖులు వెడుతున్నారు

శ్రీ గ్వాంబీ ఇక్కడికి రావటానికి ముందు ఆక్రా వెళ్లి, అక్కడ జరిగిన అన్యాధీన ఆఫ్రికన్ దేశాలసమావేశంలో పాల్గొన్నారు

అంగోలాలో పలు చోట తీవ్రపోరాటం

లిస్బన్, జులై 16 ఉత్తర అంగోలాలో మజుంబో అనేచోట జాతీయవాదులకూ, పోర్చుగల్లుఅంటే "అభిమాన విశ్వాసాలు" గల ఆఫ్రికన్ తెగవారికి నిన్న బాహాబాహీయుద్ధం జరిగిందనీ, జాతీయవాదులు 80 మంది చనిపోవటం, చాలామంది గాయపడటం జరిగిందనీ పోర్చుగీసు వార్తా సంస్థ ప్రకటించింది

ఆఫ్రికన్ తెగవారిలో ఒక్కరే చనిపోవటం, ఇద్దరే గాయపడటం జరిగిందట

ఈ తెగనాయకుడు జాతీయవాదులతో చేరిన అన్ని తెగలతోనూ పోరాడటానికి తన సైన్యాన్ని సిద్ధం చేసుకొన్నాడట

మరొకచోట సైనిక కాపలాక్రింద అంగోలా రాజధాని లువాండా వెడుతున్న మోటార్ శకటాలపై జాతీయవాదులు దాడిచేయగా 8 మంది పోర్చుగీసువారు మరణించటం, మరి 24 మంది గాయపడటం జరిగిందనీ, జాతీయవాదులు చెప్పలేనంత మంది చనిపోయారనీ కూడా ఆ వార్తాసంస్థ తెలిపింది

3 వ ప్రణాళికలో చేనేత పరిశ్రమ

రు 120 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి

మధుర, జులై 14 తమిళనాడు చేనేత పనివారల సంఘ సమావేశం యొక్క కేంద్ర కార్యనిర్వాహక సమితి నిన్న కొత్తాళంవద్ద సమావేశమయ్యింది భారతప్రభుత్వం నియమించిన కార్యనిర్వాహక సంఘం సూచించిన విధంగా చేనేత పరిశ్రమకు పునరావాసం కల్పించటానికి తృతీయ ప్రణాళికలో కనీసం రు 120 కోట్లు మంజూరు చేయాలని సమావేశం భారత ప్రభుత్వాన్ని ప్రణాళికా సంఘాన్ని కోరింది

సహకార సంఘాలకు చెందని చేనేత పారిశ్రామికులకు గృహవసతి సౌకర్యాలను కల్పించే పథకాన్ని ప్రభుత్వం ఏర్పాటుచేయాలని సమావేశం కోరింది చేనేత పనివారికి గ్రామీణ ప్రాంతాలలో ఇళ్ళుకట్టుకోవడానికి స్థలాలు, ఏర్పాటు కానున్న పాటిలైట్ నగరాల్లో వారికి కొంత భాగాన్ని, రిజర్వుచేసి వుంచాలని సమావేశం విన్నవించింది

ఆధునిక గర్లు మిలియంలో యువతీయువకుల రహస్యం
పాయా రేపటి పార్టీ విషయమే నాకు చాలా ఆందోళన కలిగిస్తున్నది అసలేమి జరుగుతుందో నా వంట ఎప్పుడూ బాగుండదు
అంగాడు వరకు వరకూ నేను వచ్చి సహాయం చేస్తానుగా ఈ లోపు వంటకు కావలసినంత తుషార్ తెప్పించి వుంచు
మరునాడు పాయా చేసిన సహాయానికి ధన్యవాదాలు
మీ విందు పార్టీకి నా హృదయపూర్వక ధన్యవాదాలు ఆహార పదార్థాలన్నీ అమోఘంగా వున్నాయి
చాలా సంతోషం మధురమైన వంటకాల తయారీలో గల రహస్యాన్ని పాయా నాకు చెప్పింది అదే తుషార్
తుషార్
విలువైనదానికి విలువయిన్న పదార్థం
(పై కి కలిపినంత కలిగియున్నది)
తయారీదారులు తుషార్ మాత్రమే
తుంగభద్రా యిండస్ట్రీస్ లిమిటెడ్, కర్నూలు.
ASP/TL-4 TEL

రెంటిలో నొకటి - అసలైన ఇండియా కాఫీ, ప్రత్యేకంగా భారతమ్య మెరిగినవారికై తయారైనది మరియు ఇతర సాంప్రదాయముల ననుసరింపగోరువారికై ఫ్రెంచి కాఫీ
Stanes
PURE INDIAN COFFEE
STANES FRENCH
G 57 12
THE UNITED COFFEE SUPPLY COMPANY LIMITED COIMBATORE

జాలీబోర్డు
బహుళ ప్రయోజనములుగల మరియు పొదుపు చేకూర్చే
ఆధునికమైన బల్ల

కనిపించే చోట్ల జాలీబోర్డు ఉపయోగము రిహార్సల్ రూంలో కార్యాలయ మరియు ఆఫీసులలో జాలీబోర్డు లోపలి భాగములలో గోడల అర్ధగోడల మిద్దెల మరియు షెల్వులు చేయుటకు వాడబడుతోంది అంతేకాక అది కొనిర్మాణము బస్సునిర్మాణము మరియు ప్యాకింగ్ పరిశ్రమలలో వాడబడుతోంది రేడియో పెట్టెలు మరియు విద్యుత్ వారుకొనే యితర వస్తువులను చేయుటలో కూడ అది సహాయపడుతోంది ఇంకా ఎనీమా పీట్లకు జీరవడే బల్లలు మరియు కుర్చీలు టేబిళ్ల మొదలైన వాటి తయారులలో కూడ దానిని ఉపయోగిస్తున్నారు.
అన్ని చోట్ల లభిస్తోంది
జాలీబోర్డు ఆధునికమైన బల్ల
ప్ర: జాలీబోర్డు అనగా ఏమిటి ?
స: అది ప్లైవుడ్ పొండర్ పైపుకేకనకలగకుండా చేయుటకై పైకి కోట అయిన ప్లైవుడ్ పొండర్డ్ కోటు ఉన్నాయి. అది అయిల్ పెంపర్ కోటుతో కనుక పిచికారీకంటా మరియు అరవడమూగా దిద్దుబాటుగా ఉంటాయి.
ఇళ్లలో జాలీబోర్డు ఉపయోగము చేత ఆధునిక గృహములలో జాలీబోర్డును ప్రతి చోట చూడవచ్చును. అర్ధగోడలను కట్టుటకు గదులను భాగములు చేయుటకు ఫ్లష్ తలుపులు మొదలగు వాటికి దాని ఉపయోగము ఎంతైనా ఉంది జాలీబోర్డు మెలమైన్ అలంకరణ కోర్టులు టేబిళ్ల ఉపరిభాగములను వంటింట్లో వంటచేసుకొనే చోట్లకు స్నానాలగదిలో వర్ణరచనకు మరియు యితర అలంకరణ వస్తువులను చేయుటకు దివ్యముగా ఉంటుంది

జాలీబోర్డు ఉపయోగము జాలీబోర్డు బహుళ ప్రయోజనము గలది అది దాదాపు అన్ని పనులకు అనువుగా ఉంటుంది అది శేరికగా దిట్టముగా మన్నికైనదిగా ఉంటుంది అది పీలికగా శేక పీలికగా పడదు శేక విరిపోదు దానికి మరుదు ఉండదు మరియు దానిని కావలసినంతే వాడుకోవచ్చును అది ఆకర్షణీయముగా ఉంటుంది మరియు ఎలుకలకు పీడగా ఎన్నో రకములని దొరకుతోంది. శబ్దాప్రపు అవసరములకు తగిన రంధ్రములుగల బోర్డులు లభిస్తున్నాయి రంగువేయ మరియు వార్నిషు వేయు పనులలో మీకు డబ్బులో మరియు శ్రమలో 50% పొదుపు చేకూరుతుంది
JOLLY BOARD
అనిల్ హార్డ్‌బోర్డ్స్ లిమిటెడ్ లక్ష్మి ఇన్సూరెన్స్ బిల్డింగ్ వర్ పీరోజ్‌షా మెహతా రోడ్ బొంబాయి.
SISTAS-AHL. 1

మద్రాసు వార్తలు

వృద్ధాప్య పింఛనుల పథకం: శ్రీ కామరాజు ఆలోచన

మద్రాసు, జులై 15 కర్ణాటక పాశ్చాత్య దేశాలలో అమలులో వున్నట్టుగా మద్రాసు రాష్ట్రములోని వృద్ధులకుకూడా పింఛను సౌకర్యము కల్పించాలని ముఖ్యమంత్రి శ్రీ కె కామరాజు ఆలోచిస్తున్నట్లు ఆంతరంగిక శాఖమంత్రి శ్రీ యం భక్తవత్సలం నేడు చెల్లడించారు

శ్రీ భక్తవత్సలం తిరువత్తియూర్ దగ్గర వృద్ధులకోసము నిర్మించే కామరాజు మనిమంటపం శంకుస్థాపనోత్సవమునకు అధ్యక్షత వహించారు

మంటపమునకు శంకుస్థాపన చేస్తూ శ్రీ కామరాజ్ నాడార్ కాంగ్రెస్ అధ్యక్షులు నిస్వార్థ వకీలు అభివృద్ధిచేయటం తమిళనాడు అదృష్టమనీ, బీదలకష్టాలు వారికి తెలిసివుండునని వారు ఎల్లాంటి ఆందోళన పడి పనిచేయవలసిన అవసరంలేదని చెప్పారు

మహాబలిపురానికి మరొక రోడ్డు

మద్రాసు, జులై 15 సముద్రపు వారన 36 మైళ్ళపొడవున మద్రాసు నుంచి మహాబలిపురంవరకు మరొక రోడ్డును వేయాలని రవాణాశాఖ వారు ఆలోచిస్తున్నారు

ఈ పథకము ననుసరించి తిరువన్మియూర్ నుంచి ముత్తుకాడు వరకు 12 మైళ్ల దూరం పక్కా రోడ్డును వేస్తారు ముత్తుకాడ దగ్గర బకింగ్‌హాం కాలవపై వంతెన నిర్మించి రోడ్డును కోవలాంగ్-మహాబలిపురం రోడ్డుతో కలపాలని సంకల్పము ఈ పథకమునకు రు 20 లక్షలు ఖర్చుకావచ్చని అంచనా

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd, by S Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1 Editor Sambhu Prasad Phone Madras 2544 & 21747 Hyderabad 5730